18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## అనంతపురం | శ్రీ సత్యసాయి
మంగళవారం | 01 ఏప్రిల్ 2025 | పేజీలు 11

టిడిపి ని కష్టకాలంలో గట్టెక్కించిన

# ఆ టిడిపి నేతకు నామినేటెడ్ పదవి లభించేనా...?

మండలంలో ఆ నాలుగేండ్లు క్యాడర్ ని ముందుకు నడిపించిన ఆ నేత ఎవరు...!

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలో టిడిపి పార్టీని గడ్డు కాలంలో గట్టెక్కించిన టిడిపి నేత దండు శ్రీనివాసులకు నామినేటెడ్ పదవి లభించేనా అనే చర్చ శింగన మల నియోజకవర్గం వ్యాప్తంగా నడుస్తోంది.పూర్తి వివరాలలోకి వస్తే 2019 ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరిగింది. టిడిపి పార్టీ అధికార కోల్పోవడం జరిగింది.2014 నుండి 2019 వరకు టిడిపి అధికారంలో ఉన్నప్పుడు శింగనమల మండలంలో



చాలా మంది నాయకులు యాక్టివ్‌గా పని చేశారు. పార్టీ ప్రతిపక్షంలోకి పోగానే నాయకులంతా స్తబ్దతగా వున్న సమయంలో టిడిపి కార్యక్రమాలు జరిపే నాయకుడే మండలంలో కరువయ్యారు. టిడిపి పార్టీ అధికారం కోల్పోగానే పెద్ద నాయకులంతా మౌనం వహించారు. దాదాపు 2020 నుండి 24 వరకు కూడా శింగనమల మండలంలో టిడిపి పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలన్న టిడిపి పేరు చెప్పుకొని ముందుకు రావాలన్న

మిగతా 4లో

## కదిరిలో ఘనంగా

# ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు

ముస్లింలతో కలిసి ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట



కదిరి, మేజర్ న్యూస్ : అల్లా దృష్టిలో అందరూ సమానమే అని.. ధనిక, పేద అనే తారతమ్యం లేదని, పేదలకు దానం చేస్తే పుణ్యఫలం లభిస్తుం దని తెలియజేశారు. ప్రతి ఒక్క ముస్లిం సోదర భావం, పరోపకార గుణాలను కలిగి ఉండి, ఇతరులకు సహాయపడాలని సూచించారు. ఈ సందర్భంగా అనే ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ముస్లింలతో కలిసి ఈద్గా మైదానంలో ప్రార్థనల్లో పాల్గొన్నా రు. ప్రార్థన ముగిసిన అనంతరం ముస్లింలకు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ రంజాన్ పర్వదిన ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేశా రు. అనంతరం ముస్లిం పెద్దలకు ముస్లింలు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్గా మైదానంలో ప్రార్థనలు నిర్వహిస్తున్న

మిగతా 3లో

నెల రోజులపాటు ఉపవాస దీక్షలో ఉన్న ముస్లింలు సోమవారం ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్ పర్వదినం) వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. పట్టణంలోని ముస్లింలు స్థానిక ఈద్గా మైదా నంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ప్రార్థన నిర్వ హించారు. ముస్లిం మత పెద్దలు సమీవుల్లా మౌలానా, షహమీర్ ఖాద్రి రంజాన్ పర్వదిన ప్రాముఖ్యతను ముస్లింలకు వివరించారు.





## ఇంచార్జ్ మంత్రి టీజీ భరత్‌ను కలిసిన అర్బన్ నియోజకవర్గ నాయకులు

**జిల్లా అధ్యక్షుడితో కలిసి మంత్రికి ఘన స్వాగతం**

**ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాలతో నగరంలోని రాజకీయాలపై చర్చ**

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : అనంతపురం జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ ను అనంతపురం అర్బన్ నియోజకవర్గ నాయకులు కలిశారు. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ తో కలిసి ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి యువ నాయకుడు సుందర్ ఇతర నాయకులు మంత్రిని కలిశారు. నగరంలోని ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు మంత్రి రాగా ఆర్.అండ్.బి అతిథి గృహంలో మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అర్బన్ నియోజకవర్గంలో రాజకీయాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి మంత్రితో చర్చించారు. ఇప్పటికే ఎమ్మెల్యే దగ్గుపాటి పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి తమ దృష్టికి తీసుకు వచ్చారని త్వరలోనే అవి పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి టీజీ భరత్ తెలిపారు. మంత్రికి అర్బన్ నియోజకవర్గ నాయకులు ఘనంగా సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు తాటి మధు, కృష్ణం రఘు, టిడిపి నాయకులు సిరిశాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# దాసరి సునీత కుర్చీ కదులుతుందోచ్



**ఎంపీపీ కైవసానికి వైసీపీ కసరత్తు**

**సభ్యుల బలం లేకుండా కూటమి కన్ను**

**బికేఎస్‌లో అడుగడుగునా ప్రజల్లో ఇదే చర్చ**

శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండలంలోని ప్రజల్లో అడుగడుగునా ఆ ఎంపీపీ కుర్చీ మార్పుపై చర్చోప చర్చలు మొదలయ్యాయి. దాసరి సునీత కుర్చీ కదులుతోందా వైసీపీ నుండి మళ్ళీ సొంత గూటికి పోయిన ఆమెకు ఆస్థానం దూరం అవుతోందా.. తిరిగి ఆ మండల ఎంపీపీ స్థానం వైసిపి ఖాతాలోకి చేరుతుందా, సభ్యుల బలం లేకున్నా కూటమి పార్టీ ఎలాగైనా ఆ ఎంపీపీ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తుందా అన్నదే అక్కడ ప్రస్తుతం హాట్ టాపిక్. ప్రజలకు సేవ చేయడం కోసం రాజకీయాల్లోకి వస్తున్నారా వారి దర్బార్ ప్రదర్శించేందుకు వస్తున్నారా అన్నది ఈ ఎంపీపీ వ్యవహారం చూస్తున్న వైసిపి నాయకులు ముక్కు సూటిగానే ఆమెను ప్రశ్నిస్తున్నారు. ఏరు దాటాక తెప్ప తగలేసినట్టు గా వ్యవహారం ఉందని వాపోతున్నారు.

బుక్కరాయసముద్రం, మేజర్ న్యూస్

**ఆ వివరాలను ఒకసారి క్షుణ్ణంగా పరిశీలిస్తే..**

2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల సమయంలో టిడిపిని వదిలి వైయస్ఆర్సీపీ పార్టీలోకి ఎంపీపీ కుటుంబం అందరి ఆమోదంతో కండువా కప్పుకున్నారు. తరువాత ఏం జరిగిందో అందరికీ తెలిసిన విషయమే, పార్టీ కండువా కప్పుకొని వచ్చిన ప్రస్తుత ఎంపీపీ దాసరి సునీతకు ఎంపీపీ గా పోటీ చేసేందుకు అవకాశం కల్పించారు వైసిపి వారు. ఇంకేముంది అప్పుడు వైఎస్ఆర్సిపికి ఉన్న చరిష్మాతో ఆమె ఎంపీపీగా ఈజీగా గెలిచిపోయింది అదృష్టం వచ్చి తలుపు తడితే ఎవరు వద్దంటారు

మిగతా 03



## రిజిస్ట్రేషన్ ప్రక్రియ మరింత వేగవంతం...

**త్వరలోనే అన్ని సబ్ రిజిస్టార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానం**

**జిల్లా రిజిస్టార్ భార్గవ్, సబ్ రిజిస్టర్లు రమణారావు, యూనస్ వెల్లడి..**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ ప్రజలు వేచి చూసే ఇబ్బందులను దూరం చేస్తూ త్వరలోనే స్లాట్ బుకింగ్ విధానం ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియని మరింత వేగవంతం చేస్తున్నట్లు జిల్లా రిజిస్ట్రార్ భార్గవ్, సబ్ రిజిస్ట్రార్లు రమణ రావు, యూనస్ లు తెలిపారు. శనివారం పాత్రికేయుల సమావేశం నిర్వహించిన అనంతరం వారు పబ్లిక్, డాక్యుమెంట్ లేఖర్లు రియల్టర్ల తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు స్లాట్ బుకింగ్ విధానాన్ని వివరించారు. ఇందులో భాగంగా ప్రజలు ఎలా స్లాట్ బుక్ చేసుకోవచ్చో తెలియజేశారు.

మిగతా 2లో



## శ్రీ సంగమేశ్వర నూతన రథ నిర్మాణానికి 25,116/- విరాళాన్ని అందజేసిన (ట్రాంజెండర్) విష్ణు ప్రియ

**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండల కేంద్రంలో ని వెలసినటువంటి శ్రీ సంగమేశ్వర స్వామి నూతన రథ నిర్మాణన్ని భక్తుల సహకారంతో కూడేరు స్థానిక గ్రామ పెద్దలు రథ నిర్మాణానికి సంకల్పించిన గ్రామ పెద్దలకు కూడేరు గ్రామపంచాయతీ కడదరకుంట గ్రామానికి చెందిన విష్ణుప్రియ (ఉల్లిగమ్మ) వాళ్ళ గురువు కోణాపురం చంద్రకళ సంగమేశ్వర స్వామి నూతన రథానికి 25116 రూలు విరాళాన్ని గుడి ఆవరణంలో స్థానిక గ్రామ పెద్దలకు అందజేశారు. ఈ సందర్భంగా విష్ణుప్రియకు, వారి కుటుంబ సభ్యులకు శాలవా కప్పి అభినందించారు.

## రిజిస్ట్రేషన్ ప్రక్రియ మరింత వేగవంతం...

▸▸ మొదటి పేజీ తరువాయి

త్వరలోనే, అనంతపురం జిల్లాలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో ఈ స్లాట్ బుకింగ్ విధానం అమలులో పెట్టబడనుంది. ఏప్రిల్ 4వ తేదీన రాంనగర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో స్లాట్ బుకింగ్ విధానం ప్రారంభమవుతుందని వారు పాత్రికేయులకు తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం క్రమబద్ధంగా నిర్వహించేందుకు ఈ విధానం ప్రతిరోజు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు అమలులో ఉంటుందన్నారు. ఈ విధానం ద్వారా ముందుగానే స్టార్ట్ బుక్ చేసుకుని నిర్దిష్ట సమయానికి తమ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకోవచ్చున్నారు. దీని ద్వారా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కార్యాలయాల్లో పనితీరు మరింత సమర్థవంతంగా కొనసాగుతుందని జిల్లా రిజిస్ట్రార్ భార్గవ్ తెలిపారు.

### మారెమ్మ ఆలయంలో చోరీ..



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గంగవరం గ్రామంలోని శ్రీ మారెమ్మ అమ్మవారి దేవాలయంలో దొంగతనం జరిగింది. స్థానికులు ఆలయ అర్చకులు పంపన్న ఆచారి తెలిపిన వివరాల మేరకు ఆలయ తలుపులు పగలగొట్టి దొంగలు మొదట హుండీ పగలగొట్టి అందులో దాదాపు రూ.50వేలు నగదు, అమ్మవారి తాళిబొట్టును, వెండి ముఖాన్ని దొంగలు ఎత్తుకెళ్లారని, ఈ సంఘటన ఆదివారం రాత్రి జరిగినట్లు తెలిపారు. ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

## ఎనుముల దొడ్డిలో
# జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీ

### ప్రథమ, ద్వితీయ బహుమతులుగా రూ.50, 30వేలు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎనుములదొడ్డి గ్రామంలో ఏప్రిల్ 26 నుండి జిల్లాస్థాయి కార్క్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రథమ బహుమతిగా రూ.50,000లు ద్వితీయ బహుమతిగా రూ.30వేలు అందించడం జరుగుతుందన్నారు. గ్రామపెద్దలు, యువకులు, క్రీడాకారులు ఆధ్వర్యంలో నిర్వహించే ఈ టోర్నమెంట్లో 2000రూపాయలు ఎంట్రీ ఫీజు తో ఏప్రిల్ 20 వరకు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల యువకుల్లో ప్రతిభను వెలికితీయడంలో భాగంగా నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్లో ఏ గ్రామానికి చెందిన టీంలో ఆ గ్రామానికి చెందిన క్రీడాకారులే జట్టులో పాల్గొనాలి. ప్రతి క్రీడాకారుడు తమ ఆధార్ తో మ్యాచ్ హాజరు కావాల్సి ఉంటుందన్నారు. వివరాలకు ఈ కింది నెంబర్లను 9449488709, 9494816303, 8374050209 సంప్రదించండి.

## బసవేశ్వర జయంతిని అధికారికంగా ప్రభుత్వమే నిర్వహించాలి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వీర శైవుల ఆరాధ్య దైవం బసవేశ్వర జయంతిని ఆంధ్రప్రదేశ్ లో అధికారకంగా రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలని వీరశైవ సంక్షేమ సమాజం ప్రతినిధులు పాటిల్ నాగన్న గౌడ్, పాటిల్ నిరంజన్ గౌడ్, చంద్రిక మల్లికార్జున విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. సోమవారం స్థానిక వీరశైవ కళ్యాణ మండపం లో సంక్షేమ సమాజం కమిటీ సభ్యుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గవి మఠం ఉత్తరాధికారి శ్రీ డాక్టర్ హరిబసవ రాజేంద్ర స్వామి హాజరయ్యారు. ఉత్తరాధికారి మాట్లాడుతూ 12వ శతాబ్దంలోనే కుల మతాలు అన్ని సమానమని, పురుషులతో పాటు స్త్రీలు సమానంగా మెలగాలని బసవేశ్వరుడు చాటి చెప్పినట్లు గుర్తు చేశారు. సమాజంలో అందరూ ఒకటేనని, అదేవిధంగా హిందూ ధర్మాన్ని, వీరశైవ మత బోధనలను ఆయన యొక్క వేల ప్రవచనాల ద్వారా ఎంతోమందిని చైతన్య పరిచారని చెప్పారు. అలాంటి మహనీయుని జయంతిని తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర లోనూ అధికారికంగా ప్రభుత్వాలు నిర్వహిస్తున్నాయని, బసవేశ్వర జయంతిని ఆంధ్రప్రదేశ్ లోనూ అధికారికంగా ప్రభుత్వమే నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు చెప్పారు. అనంతరం అనంత జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉగాది పురస్కారాలు అందుకున్న జరుట్ల రాంపురం జరుట్ల రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకుడు నాగరాజు స్వామిని వీరశైవ



సంక్షేమ సమాజం తరపున ఘనంగా సత్కరించారు. సంక్షేమ సమాజం ప్రతినిధులు మాట్లాడుతూ బసవ జయంతి సందర్భంగా నియోజకవర్గంలో పెద్ద ఎత్తున వీర శైవులందరూ భారీ ప్రదర్శన చేపట్టి మహనీయుని జయంతిని ఘనంగా నిర్వహించాలని ప్రతిపాదించారు. ఇందులో భాగంగా పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వీరశైవ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించి, అందులో గెలుపొందిన పిల్లలకు బహుమతుల ప్రధానం ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సంక్షేమ సమాజం సభ్యులు గంగవరం ప్రసాద్, దుద్దేకుంట భాస్కర్ రెడ్డి, సత్యనారాయణ, బొజ్జప్ప, తట్రగల్లు నాగేంద్ర, టీచర్ లోకేష్, వెలిగొండ గంగాధర్, దేశాయి వీరేష్, మోపిడి చంద్రమౌళి, రాజేష్ స్వామి, శివ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## దుద్దేకుంట గ్రామ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

### ముగ్గురికి తీవ్ర గాయాలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దుద్దేకుంట గ్రామ సమీపంలో హంద్రీనీవా కాలువ వద్ద ద్విచక్ర వాహనదారుడు ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు రామసాగరం గ్రామానికి చెందిన బొజ్జప్ప మద్యం సేవించి తన ద్విచక్ర వాహనంతో దుద్దేకుంట గ్రామం నుండి అంకంపల్లి గ్రామానికి బోయ శ్రీకాంత్, భార్య, మూడు సంవత్సరాల బాలుడుతో వస్తున్న ద్విచక్ర వాహనాన్ని గుద్దడంతో ముగ్గురికి తీవ్ర గాయాలయాన్ని గాయపడ్డ వారిని ప్రైవేటు వాహనంలో హాస్పిటల్ తరలించారు.

## కనేకల్లు లో ఘనంగా రంజాన్ వేడుకలు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ లో రంజాన్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం ముస్లిం సోదరులందరూ కబరస్తానికి వెళ్లి అల్లాహ్ ప్రార్థనలు నిర్వహించారు. సంవత్సరానికి వచ్చే ఒకసారి ఈ పవిత్రమైన రంజాన్ పండుగ కోసం అందరూ ఎదురు చూస్తుంటారు. రంజాన్ నెలలో ఆకాశంలో నెలవంక కనబడగానే రంజాన్ ఉపవాస దీక్షను ప్రారంభిస్తారు. మత సామరస్యానికి సహృదయానికి సర్వ మానవ సమానత్వానికి ప్రత్యేకంగా ఈ రంజాన్ పండుగను జరుపుకుంటారు. రంజాన్ ఉపవాస దీక్ష 30 రోజుల పవిత్రమైన రంజాన్ నెల పాటిస్తారు. ఈ రంజాన్ మాసంలో చివరి రోజైన ముస్లిం సోదరులందరూ కబరస్తాన్ కు వెళ్లి పవిత్రమైన అల్లాహ్ కోసం తమ నమాజ్ ను నిర్వహించిన తర్వాత ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటారు.

## గరుడ చేడులో రాతి దూలం లాగుడు పోటీలు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ఉగాది పండగ సందర్భంగా కణేకల్ మండలం గరుడచేడు గ్రామంలో రాతి ధూలం లాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో 8 జతలు ఎద్దులు పాల్గొన్నాయి. మొదటి బహుమతి రూ.12వేలు రెండవ బహుమతి రూ.8వేలు మూడవ బహుమతి రూ.5వేలు ప్రకారం గ్రామస్తులు అందించారు. గ్రామానికి చెందిన రంగాపురం అనిల్ గారి ఎద్దులు 15 నిమిషాలలో 900 మీటర్లు దూరం లాగి మొదటి బహుమతి సాధించాయి. గ్రామస్తులు పండుగను సంతోషం గా జరుపుకున్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

**హీరేహాళ్ మండల వ్యాప్తంగా ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ముస్లింలు**

**సోమలాపురం ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న మైనార్టీ మండల యూత్ అధ్యక్షుడు అమీర్ భాష**




**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** రంజాన్ పర్వదిన వేడుకలను సోమవారం మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు ఈద్గా మైదానాలలో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ఎంతో కఠిన తరమైన ఉపవాస దీక్షలో విరమింపజేసి తమ రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించడం ముస్లిం సోదరుల ప్రతీక. అంతేకాకుండా ఉదయం నుంచి నమాజ్ కార్యక్రమాలు , ప్రత్యేక ఈద్గాల మైదానాల వద్ద ప్రార్థనలో పాల్గొని పలు విషయాలు మీడియాకు వెల్లడించారు. మండల మైనార్టీ యూత్ అధ్యక్షుడు సోమలాపురం అమీర్ బాషా మాట్లాడుతూ రంజాన్ సందర్భంగా తోటి ముస్లిం సోదరులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింలు జరుపుకునే అతిపెద్ద పండుగలో రంజాన్ ఒకటి . ఆధ్యాత్మికత పునరుద్ధరణ, హృదయ శుద్ధి తో పాటు అల్లా హ్ కృపను పొందే పవిత్రమైన పండుగగా ముస్లింలు భావిస్తారు. ఎంతో కఠినమైన ఉపవాస దీక్షలు పాటిస్తూ దానధర్మా లు రంజాన్ మాసంలో ప్రార్థనలు నిర్వహిస్తున్నట్లు మైనార్టీ అధ్యక్షుడు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఈద్గాల వద్ద బందోబస్తు నిర్వహించారు.

## బెలుగుప్ప మండలంలో ఘనంగా రంజాన్ వేడుకలు

### ఈద్గా మైదానంలో ముస్లింల ప్రార్థనలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని జామియా కమిటీ ఆధ్వర్యంలో ఈద్గా మైదానం నందు ముస్లిం సోదరులు సోమవారం ప్రార్థనలు చేసి రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు. ముస్లింలు జరుపుకునే ప్రధాన పండుగలలో రంజాన్ (ఈదుల్ ఫిత్ర ) కు అత్యంత ప్రాముఖ్యత ఉన్న పండగ, రంజాన్ అనేది ఒక మాసం పేరు, ముస్లింలు ఈ మాసం ఎంతో పవిత్రమైనదిగా భావిస్తారు. రంజాన్ నెల ప్రారంభమైనప్పటి నుండి, సూర్యోదయం నుంచి సూర్యాస్తమం వరకు ఉపవాసం ఉంటారు. దీన్ని "రోజా" అని పిలుస్తారు. ఆహారం, పానీయం అన్నిటికీ దూరంగా ఉంటారు. ఇంకా ఉపవాస దీక్షలను మూడో ఆస్రాలుగా విభజించారు. తొలి పది రోజులు ఉపవాస కాలాన్ని రహ్మత్ అని, రెండో సారి వచ్చే పది రోజులు కాలన్ని బర్కత్ అని, చివరి పది రోజుల్లో వచ్చే ఉపవాస కాలన్ని మాగ్ఫిరత్ అని, ఖర్జూరాలు తిని ఉపవాసాలు విరమించుకుంటారు. ఈ పవిత్ర ఉపవాసాలు ముగింపు రోజు రంజాన్ పండుగ జరుపుకుంటారు. అది కూడా నెలవంక దర్శనం తర్వాత, పండగ సందర్భంగా ప్రతి ముస్లిం సోదరులు కొత్త బట్టలు ధరించి ఊరు బయట ఈద్గా మైదానంలో భక్తశ్రద్ధలతో ప్రార్థనలు చేసి అనంతరం ఒకరు ఒకరు ఈద్ ముబారక్ (శుభాకాంక్షలు) చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రెసిడెంట్ హుస్సేన్ పీరా, వైస్ ప్రెసిడెంట్ శర్మస్ వలి, సెక్రటరీ మస్తాన్, కమిటీ సభ్యులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# పేదలకు దాన ధర్మం చేయడమే లక్ష్యం భక్తిశ్రద్ధలతో రంజాన్ ప్రార్థనలు

**కూడేరు మేజర్ న్యూస్ :-** కూడేరు మండల కేంద్రంలో వున్న ఈద్గా మైదానంలో భక్తిశ్రద్ధలతో సోమవారం ముస్లింలు రంజాన్ ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లింలు మాట్లాడుతూ... పేదలకు దానం, ధర్మం చేయడమే లక్ష్యమని ముస్లింలు పేర్కొన్నారు. అంతేగాక రంజాన్, దీనిని ముస్లింలు అత్యంత పవిత్రమైనదిగా ఈ మాసంను భావిస్తారు అని తెలిపారు. దానికి ప్రధానమైన కారణం "దివ్య ఖురాన్" గ్రంథం ఈ మాసంలో అవిర్భవించడమే అని క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే "రంజాన్ మాసం" అని తెలిపారు. ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్య మున్న రంజాన్ మాసం ప్రత్యేక ప్రార్థనలు. కఠిన ' రోజు ' ఉపవాస దీక్షలు, దానధర్మాలు, ఆధ్యాత్మిక సందేశాలతో సాగుతుంది అని. మహ్మద్ ప్రవక్త లా ఇల్లాహ ఇల్లాల్ల అనే సూత్రం ప్రకారం మానవులను కష్టాల నుంచి కాపాడేందుకు ఈ మాసాన్ని సృష్టించినట్లు చరిత్ర చెబుతోంది అని తెలిపారు.



ఈ మాసంలో రోజుకు ఐదు పర్యాయాలు నమాజ్‌తో పాటు ప్రత్యేక ప్రార్థనలు చేస్తారుఅని. పవిత్ర మాసంలో దానధర్మా లకు కూడా ప్రత్యేకమైన స్థానం ఉంది. అని తెలిపారు. ఈ నెలలో చనిపోతే నేరుగా స్వర్గానికి చేరుతారని, నరకపు ద్వారాలు మూసి ఉంటాయని ముస్లింల ప్రగాఢ నమ్మకంఅని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం లు ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# దాసరి సునీత కుర్చీ కదులుతుందోచ్ ?

▸▸ మొదటి పేజీ తరువాయి

అన్న చందంగా జరిగింది వ్యవహారం. తర్వాత అప్పటి శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే అయినటువంటి జొన్నలగడ్డ పద్మావతి బంధువులతో విభేదాలు రావడంతో 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల తదనంతరం మళ్లీ సొంతగూటికి చేరారు. కానీ వైయస్సార్సీపి నుంచి గెలుపొంది ఆ పార్టీకి రాజీనామా చేయకనే మళ్లీ టీడీపీ గూటికి చేరడం ఎంతవరకు సబబో వారి విజ్ఞతకే వదిలేసేయమంటూ నాయకులు చర్చించుకుంటున్నారు.

**మండలంలో ఎవరి బలం ఎంత అని పరిశీలిస్తే:**

మండలంలో వున్నా ఎంపీటీసీ స్థానాలు 19ఉండగా ఇందులో 14స్థానాలు వైస్సార్సీపీకి ఎక్కువస్థానాలు ఉండడంతో ఇంకా ఎంపీపీ కుర్చీ కదలడంకూడా తథ్యం అంటున్నారు. బుక్కరాయసముద్రం ఎంపీపీ బీసీ కి రిజర్వు కాగా ఇప్పుడున్న ఎంపీపీ సామజికవర్గానికే ఈసారి కూడా అవకాశం కల్పించాలని పెద్దలు భావిస్తున్నారు. మరి ఏం జరుగుతుందో ఏమిటో వేచి చూడాలం టున్నారు ఆ ప్రాంత ప్రజలు. ఇందులో కోసమేరుపు ఏమిటంటే టీడీపీ ఎంపీటీసీ లు కూడా ప్రస్తుతం వున్నా ఎంపీపీ కి వ్యతిరేకంగానే వున్నారని సమాచారం. ఇలా జరగడానికి కారణం ఎంపీపీనేనని పార్టీ మరే సమయంలో కనీసం మండలంలో వున్నా టీడీపీ నాయకులని ఎవరిని సంప్రదించకుండా పార్టీ కండువా వేసుకోవడమే ఇందుకు కారణమని పలువురు కూటమి పార్టీ శ్రేణులు పెదవిరుస్తున్నారు.

# అంబేద్కర్ ఎస్సీ, ఎస్టీ జాయింట్ యాక్షన్ నూతన కమిటీ ఏర్పాటు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అట్టడుగు వర్గాలు, బడుగు బలహీన నిరుపేదల పక్షాన వారి అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులు, సంఘ సంస్కర్తల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకునేందుకు అంబేద్కర్ ఎస్సీ, ఎస్టీ నూతన జాయింట్ యాక్షన్ కమిటీని ఎన్నుకున్నట్లు ఎస్సీ, ఎస్టీ హక్కుల సాధన సమితి వ్యవస్థాపకులు మీనుగ గోపాల్, సమాజ సేవకులు పాల్తూరు ఆనందరాజు తెలిపారు. సోమవారం స్థానిక గాంధీ హరిజన హాస్టల్ నందు ఉరవకొండ నియోజకవర్గం ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్, ప్రజా, విద్యార్థి సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మేనుగ గోపాల్ , పాల్తూరు ఆనందరాజు అధ్యక్షత వహించి మాట్లాడారు. ఏప్రిల్ 5 వ తేదీన బాబు జగ్జీవన్ రావు, ఏప్రిల్ 9 న ఫాదర్ విల్సన్ పెర్రర్, ఏప్రిల్ నెల 11 న మహాత్మ జ్యోతిరావు పూలే, ఏప్రిల్ 14వ తేదీ డాక్టర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను సమిష్టిగా ఘనంగా జరుపుకోవాలని భావనతో అన్ని వర్గాల వారు కలిసి జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జేఏసీ కన్వీనర్ గా మధు ప్రసాద్, కో కన్వీనర్ గా సాకే పురుషోత్తం, కార్యవర్గ సభ్యులుగా బి. సాకే రమేష్, పృధ్వి, విశ్రాంత ఉపాధ్యాయులు తమన్న, ట్రెజరర్ గా మీనుగ భాస్కర్ ను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈనాటి సమావేశానికి అత్యధికులు హాజరు కాలేదని, ఏప్రిల్ 2వ తేదీ సాయంత్రం 4 గంటలకు పూర్తిస్థాయి జాయింట్ యాక్షన్ కమిటీ ఎన్నుకోనున్నట్లు తెలిపారు. అదేవిధంగా కార్యక్రమాల నిర్వహణకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జయప్రకాష్, మల్లికార్జున, రాజశేఖర్, సోమశేఖర్, గుడిసెల రాజేష్, రాము, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు యధావిధిగా పదవ తరగతి సోషల్ స్టడీస్ పరీక్ష

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ ఉన్నత పాఠశాలల యాజమాన్య ప్రధానోపాధ్యాయులకు ఏప్రిల్ ఒకటో తేదీన యధావిధిగా ఉదయం 9:30 గంటల నుండి 12:45 గంటల వరకు సోషల్ స్టడీస్ పదవ తరగతి పరీక్ష జరుగుతుందని డీఈవో ప్రసాద్ బాబు, ఏసి గోవింద నాయక్ సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని విద్యార్థులు వారి తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయులు తెలియజేయాలని పేర్కొన్నారు.

# కమ్యూనిస్టు నేత ఛాయాపురం రంగన్నకు ఘన నివాళి



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** కార్మిక, కర్షక వర్గాల అభ్యున్నతి కోసం అలు పెరగని పోరాటాలు చేసిన కామ్రేడ్ ఛాయాపురం రంగన్న చిరస్మరణీయుడని, తన ఆఖరి నిమిషం వరకు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి నిరాడంబర జీవితాన్ని గడిపిన మహోన్నత వ్యక్తి అని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మల్లికార్జున, సిపిఐ సీనియర్ నాయకులు గెన్నే మల్లేష్, పురిడి తిప్పయ్య, హెూతూర్ శ్రీధర్ అన్నారు. ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు దివంగత చాయాపురం రంగన్న 7వ వర్ధంతి వేడుకలను ఆయన స్వగ్రామం వజ్రకరూర్ మండలంలోని ఛాయాపురం గ్రామ శివారు రంగన్న స్మారక స్తూపం వద్ద సోమవారం ఉదయం ఆయన తనయుడు తమ్మినేని రాజశేఖర్ సిపిఐ నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ముందుగా రంగన్న స్మారక స్తూపం వద్ద ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం సిపిఐ పార్టీకి ఆయన చేసిన సేవలను కొనియాడారు. దివంగత కామ్రేడ్ రంగన్న ఆశయాలను కొనసాగించడమే మనందరి లక్ష్యమని పిలుపునిచ్చారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో రంగన్న కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. ఆనాటి భూ పోరాటంలోనూ, నిరుపేదల నివాస స్థలాల కోసం, జిల్లాకు సాగునీరు, తాగునీరు వంటి ప్రజా సమస్యల పరిష్కారానికి ఎన్నో అలుపెరుగని పోరాటాలు చేశారని గుర్తు చేశారు. గతంలో ఛాయాపురం గ్రామానికి ఆయన వరుసుగా ఆరుసార్లు సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికై నియోజకవర్గ రాజకీయాలలో ఎంతో ఆదర్శ జీవితాన్ని గడిపినట్లు కొనియాడారు. తండ్రి బాటలోనే ఆయన తనయుడు తమ్మినేని రాజశేఖర్ సమాజానికి సేవ చేయాలనే తపనతో తమ ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. గతంలో ప్రభుత్వ ఆసుపత్రిలో నిరుపేదల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారని, అదేవిధంగా వేసవిలో ఆసుపత్రికి వచ్చే రోగులకు తాగునీటికి ఇబ్బంది లేకుండా ఉండేందుకు మినరల్ వాటర్ చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం ఉరవకొండ పట్టణం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయం ఐదు కల్లు సదాశివ భవన్ లో దివంగత కామ్రేడ్ చాయాపురం రంగన్న వర్ధంతి వేడుకలను సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మల్లికార్జున, వైకాపా నాయకులు ఎం అశోక్ కుమార్ ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చన్న రాయుడు, చక్రధర్, పాల్తూరు ఆనంద్ రాజ్, ఏఐవైఎఫ్ నాయకులు నవీన్ బాబు, వేణు, నరేష్, రామ్ చరణ్, మాజీ విద్యార్థి నాయకుడు పార్టీ నిరంజన్ గౌడ్, ఛాయాపురం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# కదిరిలో ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు

▸▸ మొదటి పేజీ తరువాయి

ముస్లింలకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా కదిరి డిఎస్పి శివన్నారాయణ స్వామి, పట్టణ సీఐ డివి నారాయణరెడ్డి ల ఆధ్వర్యంలో పోలీసులు ట్రాఫిక్ మళ్లింపు చేపట్టారు. ప్రార్థనలు ముగిసే వరకు కాలేజ్ నుండి టవర్ క్లాక్ వరకు వాహనాలు రాకపో కలను నియంత్రించి మరో రోడ్డు గుండా ప్రయాణం చేసేలా చూశారు. ఈ ప్రార్థన లో ముస్లింలతో పాటు మాజీ ఎంపీ కర్నూల్ నిజాం, మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాంద్ బాషా, టిడిపి నాయకులు పవన్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, కౌన్సిలర్ ఆల్ఫా ముస్తఫా, కేవెస్ బహావుద్దీన్, వైసిపి కదిరి సమన్వయకర్త బివెస్ మక్బుల్ అహ్మద్, ఎస్ఎండి ఇస్మాయిల్, సాదత్ అలీఖాన్, వజ్ర భాస్కర్ రెడ్డి, కేవెస్ షబ్బీర్, బాబ్జాన్, సమీర్ ఖాన్, అబ్బాస్ అలీ, మండి నజీర్, ముస్లింలు పాల్గొన్నారు.

# కణంపల్లి నల్లమ్మకి ప్రత్యేక పూజలు



**గార్లదిన్నె మజర్ న్యూస్ :** మండల పరిధిలోని కనం పల్లి గ్రామంలో నల్లలమ్మ తల్లికి ఉగాది పర్వదినం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారు లు బాలనల్లప్ప, శీనా వేకువ జామున అమ్మవారిని ప్రత్యేక ఆలంకరణ చేశారు. పలు గ్రామాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. కోర్కెలు నెరవేరిన భక్తులు స్వామివారికి మొక్కులు నెరవేర్చారు.

# శ్రీ అనంతేశ్వర స్వామి దేవాలయంలో సామూహిక పారాయణం

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** వసంత నవరాత్రులలో భాగంగా రెండవ రోజు సోమవారం మహిళా మండలి వారి ఆధ్వర్యంలో సామూహిక పారాయణం కొనసాగింది. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ మణిద్వీప వర్ణన పారాయణం, శ్రీదేవి ఖడ్గమాల స్తోత్రం పారాయణం, మహా మంగళహారతి అనంతరం తీర్థప్రసాదాలను వినియోగించారు. కార్యక్రమంలో మహిళలు భక్తులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# శ్రీ సంగమేశ్వర స్వామి నూతన రథ నిర్మాణానికి భారీ విరాళాలు



**కూడేరు,మేజర్ న్యూస్:** జోడు లింగాల శ్రీ సంగమేశ్వర స్వామి నూతన రథం నిర్మాణానికి భారీగా విరాళాలు అందుతున్నాయి. కూడేరు గ్రామానికి చెందిన బాట నారాయణప్ప, బాట నరసమ్మ, 25,116/-. బాట వెంకటేశు బాట పార్వతి 25,116/-, బాట సదాశివప్ప సావిత్రమ్మ 25,116/- చొప్పున భారీ విరాళాలను సోమవారం ఆలయం వద్ద గ్రామ పెద్దలకు అందజేశారు, ఈ సందర్భంగా బాట కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. దక్షిణ భారతదేశంలోని ప్రసిద్ధిగాంచిన జోడిలింగాల సంగమేశ్వర స్వామి వార్ల భక్తుల కొంగు బంగారమై విరాజిల్లుతోంది. ఆ సంగమేశ్వర స్వామి ఆశీస్సులతో ఆలయ రథం నిర్మాణానికి మావంతు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం బాటా కుటుంబ సభ్యులకు ప్రత్యేక మైన పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి, శాలువా లతో సన్మానించారు ఈ కార్యక్రమంలో బాట కుటుంబ సభ్యులతో పాటు, కరణం నాగరాజు,అంకె సంగప్ప అంకె రమేష్, మల్లికార్జున, సన్నీ రప్ప ఆమిదాల రాము, కుమ్మర వెంకట రాముడు, చాకలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా నరసింహస్వామి ఇరుముడి కార్యక్రమం

### పాదయాత్రతో వెళ్లి దీక్షను విరమించిన మాలాదారులు



రాయదుర్గం, మేజర్ న్యూస్: మండలంలోని మల్లాపురం వద్ద వెలిసిన శ్రీ లక్ష్మీనవనరసింహస్వామి దీక్షను బూనిన మాలాధారులు సోమవారం దీక్షను విరమించారు. ఈ సందర్భంగా విప్రమలై నరసింహస్వామి ఆలయకమిటీ గౌరవాధ్యక్షులు రామ్మూర్తి స్వామీజీ ఆధ్వర్యంలో మాలాధారులు పట్టణంలోని కోట ఏరియాలో ఉన్న శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామి దేవాలయానికి చేరుకుని ఫలపంచామృత పూజలు నిర్వహించారు. అనంతరం రామ్మూర్తి స్వామీజీ శ్రీహరి ముడి( ఇరుముడి) ని మాలాధారుల శిరస్సుపై ఉంచారు. ఇరుముడి ధరించిన మాలధారులు 28 మంది 5 కి.మీటర్ల దూరంమ లో ఉన్న విప్రమలై నరసింహస్వామి దేవాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. అక్కడ రామ్మూర్తి స్వామి ఆధ్వర్యంలో ఇరుముడిలో ఉన్న తేనెతో నరసింహస్వామికి, నెయ్యితో అమ్మవారికి అభిషేకం గావించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహామంగళహారతి అనంతరం మాలాధీక్షను విరమించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షులు బీఎస్జీ తిప్పేస్వామి, ఉపాధ్యక్షుడు ధర్మన్నతో పాటు సభ్యులు సత్యనారాయణ, జీఎన్ నరసింహులు, వెంకటేశులు, కమలాక్షుడు, గురునాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సుంకులమ్మ దేవీ రథోత్సవం



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : మండలంలోని పొట్టిపాడు గ్రామంలో వెలసిన శ్రీ సుంకులమ్మ దేవత రథోత్సవం సమూహ దేవాలయ కార్యనిర్వహణ అధికారి అంగదాల కృష్ణయ్య పర్యవేక్షణలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. అమ్మవారి రథోత్సవాన్ని పురస్కరించుకొని అర్చకులు మనోహర్ సోమవారం ఉదయం 8గంటలకు గణపతి పూజ, పుణ్యాహవాచనము, అమ్మవారి మూల విగ్రహములకు స్త్రీ సూక్తముచే పంచామృత అభిషేకం, కలశ స్థాపన, రథ హెూమం, బలి, పూర్ణాహుతి, మధ్యాహ్నం 12గంటలకు మడుగుతేరు, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. రథోత్సవం సందర్భంగా భక్తులకు ఎం సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన వితరణ గావించారు. గ్రామ పెద్దలు, భక్తులతో కలిసి సాయంత్రం నిర్దేశిత సమయం 5 గంటల నుంచి 7 గంటల వరకు అమ్మవారి రథోత్సవ వేడుకలను కనుల పండుగ జరిపారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తజన సందోహం నడుమ అమ్మవారి రథాన్ని గ్రామ పురవీధుల వెంబడి లాగి తిరిగి యధాస్థానానికి చేర్చారు. అమ్మవారి రథోత్సవాన్ని పురస్కరించుకొని భక్తులు ఉదయము నుంచి సాయంత్రం వరకు సుంకులమ్మ అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. రథోత్సవంలో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా రూరల్ సీఐ చిన్న గౌస్ ఆదేశాల మేరకు వజ్రకరూర్ ఎస్సై నాగ స్వామి పటిష్ట పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆవులన్న గ్రామంలో ఘనంగా రంజాన్ వేడుకలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఆవులన్న గ్రామంలో ఈద్గా నందు ముస్లిం సోదరులు సోమవారం ప్రార్థన లు చేసి రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు. ముస్లింలు జరుపుకునే ప్రధాన పండుగలలో రంజాన్ అత్యంత ప్రాముఖ్యత ఉన్న పండగ. ముస్లింలు ఈ మాసం ఎంతో పవిత్రమైనదిగా భావిస్తారు. ఆవులన్న గ్రామ సమీపంలో ఈద్గా నందు భక్తశ్రద్ధలతో ప్రార్థనలు చేసి అనంతరం ఒకరికొకరు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ మస్తాన్, వన్నూరు వలి, గుర్రప్ప, కాజా, పెద్దలాలు స్వామి, చిన్న లాలు స్వామి, వన్నూరు స్వామి, పెద్ద ఆశనప్ప, హజారత్ సఫీ మౌలాల ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.






## ఆ టిడిపి నేతకు నామినేటెడ్ పదవి లభించేనా...?

▸▸ మొదటి పేజీ తరువాయి

భయ పడి రాలేని పరిస్థితుల్లో శింగనమల మండలంలోని టిడిపి నాయకులకు,కార్యకర్తలకు తాను అండగా ఉంటానని పార్టీ కార్యక్రమాలు కొనసాగించాలని తన సొంత ఖర్చులతో ముందుండి నడిపించిన నాయకుడు దండు శ్రీనివాసులు. ఎంతో మంది కార్యకర్తలకు, మరెంతోమంది నిరుపేదలకు ఎంతో సహాయం చేసి ముందుండి కార్యక్రమాలను నడిపించిన నేతగా పేరు తెచ్చుకున్నారు.ఓ వైపు సేవా కార్యక్రమాలు కొనసాగి స్తూనే మరో ప్రక్క పార్టీ కార్యక్రమాలను చురుగ్గా నడిపించారు.నిరుపేదల వివాహాలకు,కార్యకర్తల కష్టాలను తీరుస్తూ ముందుకు నడిచారు.టిడిపి కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తే తన సొంత ఖర్చులతో కేసులను డీల్ చేసిన నాయకుడు దండు శ్రీనివాసులు.మండల వ్యాప్తంగా టిడిపి పార్టీ సభ్యత్వ కార్యక్రమాలకు ముందుండి చేయించారు.

టిడిపి పార్టీ ప్రతిపక్షంలో చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి ప్రోగ్రాం కార్యక్రమాలు నిర్వహించారు.టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు.ఎమ్మెల్సీ ఎన్నికలకు కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమం చేపట్టారు.బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని పాదయాత్ర కార్యక్రమం చేపట్టారు.టిడిపి పార్టీ ధర్నా,రాస్తారోకో కార్యక్రమాలలో అలుపెరగని ఉద్యమ నేతగా పేరుంది.మండలంలో ఎవరైనా శీనన్న ఆపద అంటే ముందుండి సమస్యలను పరిష్కరించారు.దాదాపు కోట్ల రూపాయలు ఖర్చు చేసి శింగనమల మండలంలో టిడిపి పార్టీకి మంచి ఊపు తెచ్చారు.టిడిపి పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ అనంతపురం జిల్లాలోని శింగనమల నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహించినప్పుడు నియోజకవర్గం ప్రారంభం నుండి చివరి వరకు దారి పొడవునా నారా లోకేష్ ,టిడిపి నాయకుల ఫోటోలతో దండ శ్రీనివాసులు ఫ్లెక్సీలతో ఘన స్వాగతం పలికారు.

అలాంటి తరుణంలో నారా లోకేష్ దండు శ్రీనివాసులను దగ్గరకు పిలుచుకొని పార్టీ కోసం కష్టపడి పని చేస్తున్నావని టిడిపి పార్టీ అధికారంలోకి రాగానే నీకు తప్పకుండా నామినేటెడ్ పదవి కేటాయించే బాధ్యత తాను తీసుకుంటానని హామినిచ్చారు. పార్టీకోసం కష్టపడి పని చేస్తున్న దండు శ్రీనివాసులకు హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ కూడా పార్టీలో మీకు సముచిత స్థానం కల్పిస్తామని హామి ఇచ్చారు.నారా లోకేష్ తో పాటు చంద్రబాబు నాయుడు కూడా దండు శ్రీనివాసులుకు నామినేటెడ్ పదవి కేటాయిస్తామని పలు సందర్భాలలో మాట ఇచ్చారు.టిడిపి పార్టీ అధికారంలోకి రావడానికి శింగనమల మండలంలో కష్టించి పనిచేసిన నాయకులలో దండు శ్రీనివాసులు కూడా ముఖ్య నాయకుడని చెప్పవచ్చును. దండు శ్రీనివాసులు రాయల్ సామాజిక వర్గంలో ఆయనకు మంచి పట్టు ఉంది.మరి ముఖ్యంగా శింగనమల మండల టిడిపిలో మంచి పట్టు వుండటంతో పాటు వేలాది మంది అభిమానులు వున్నారు. టిడిపి పార్టీ అధిష్టానం కూటమి ప్రభుత్వం దండు శ్రీనివాసులకు నామినేటెడ్ పదవి కేటాయించాలని కోరుతున్నారు.

## పవన్ చొరవ ఉపాధికి పంచ ప్రాధాన్యతలు..

### పశువుల నీటి తొట్టెలు.. చెరువుల పునరుద్ధరణ.. ఫారం పాండ్స్ నిర్మాణం.. సగటు వేతనం.. ఫిడర్ ఛానల్..

### త్రైమాసిక లక్ష్యాలు గ్రామాల్లో నేటి నుండి ఉపాధి పనులు ప్రారంభం..

### సగటు వేతనంతో కూలీలకు ఆర్థిక భరోసా...

### పటిష్ట ప్రణాళికతో పనుల లక్ష్యాలను అధిగమిస్తాం...

### ఉపాధి హామీ పిడి సలీం భాష




**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవ ఉపాధికి పంచప్రాణాలుగా పంచ ప్రాధాన్యతలు నిలుస్తున్నాయి. పశువుల నీటి తొట్టెలు, చెరువుల పునరుద్ధరణ.. ఫారం పాండ్స్ నిర్మాణం.. సగటు వేతనం.. ఫిడర్ ఛానల్ వంటి పనులను త్రైమాసిక లక్ష్యాలుగా చేసుకుని ఏప్రిల్ ఒకటి నుంచి ఉపాధి పనులు ఈ ఆర్థిక సంవత్సరం తాజాగా ప్రారంభం కానున్నాయి. పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సగటు వేతనం కూలీలకు ఆర్థిక భరోసాను ఇస్తోంది. పటిష్ట ప్రణాళికతో పనుల లక్ష్యాలను అధిగమిస్తామని ఉపాధి హామీ పిడీ సలీం భాష నేటి దినపత్రిక సూర్య మేజర్ న్యూస్ కు తెలిపారు.




**పశువుల నీటి తొట్టెలు.. :** వేసవిలో త్రాగు నీటి ఎద్దడి కారణంగా పశువులకు త్రాగు నీటి కొరకు పశువుల నీటి తొట్టెలు 646 నిర్మాణాలకు ప్రతిపాదనలు అన్ని మండలాల నుండి స్వీకరించారు. ఏప్రిల్ 1న పరిపాలన ఆమోదం పొంది, ఏప్రిల్ 10, 2025 లోపు అన్ని నిర్మాణాలు పూర్తి చేసి పైపు లైన్ ద్వారా నీటిని నింపి పశువులకు దాహార్తిని తీర్చాలని సిబ్బందిని ఆదేశించారు.

**చెరువుల పునరుద్ధరణ :** గ్రామ, రోడ్డు సమీపాన గల ప్రతి మండలంలో 1 లేదా 2 చెరువులను గుర్తించి వాటిని అభివృద్ధి చేసేందుకు ఒకటి నుండి ఐదు ఎకరాల విస్తీర్ణం గల చెరువులను గుర్తించి ప్రతిపాదనలు పంపాలని అన్ని మండలాల సిబ్బందిని ఆదేశించారు. మొదటి త్రైమాసికంలో ప్రతి మండలములో 1 చొప్పున జిల్లా లో 31 చెరువులను జూన్ 2025లోపు పూర్తి చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

**ఫారం పాండ్ ల నిర్మాణం :** ప్రతి రైతు పొలములో సేద్యపు నీటి కుంటను నిర్మించాలనే సంకల్పముతో మొదటి దశగా జిల్లాకు 9000 సేద్యపు నీటి కుంటల నిర్మాణాలు ఏప్రిల్ నుండి జూన్ 2025 లోపు పూర్తిచేయాలనీ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఏప్రిల్ నెలలో 4500, మే నెలలో 2700 మరియు జూన్ నెలలో 1800 సేద్యపు నీటి కుంటల నిర్మాణము పూర్తి చేయాలనీ ప్రతి గ్రామపంచాయితీకి 15 చొప్పున లక్ష్యంగా ఇచ్చారు. ఇప్పటికే 500 సేద్యపు నీటి కుంటల నిర్మాణము పూర్తీ చేశారు. మిగిలిన 8500 జిల్లా లో మొదటి ప్రాదన్యతగా వీటిని పూర్తి చేస్తామని పిడి తెలిపారు. పెద్ద సంఖ్యలో సేద్యపు నీటి కుంటలు చేపట్టినయెడల జిల్లా లో భూగర్భ జలాలు పెంపొదించుటకు సేద్యపు నీటి కుంటలు చాలా వరకు దోహాదం చేయనున్నాయి.

**సగటు వేతనం :** ఉపాధి హామీ వేతన దారులకు దినసరి వేతనము రూ.300 పొందేలా సరిపడు గ్రూపు మార్కింగ్ ఇచ్చి, కనీసం 5 గంటలు పని ప్రదేశము లో పని చేసేలా కూలీలకు మేట్లకు అవగాహనా కల్పించాలి. జిల్లాలో గత ఆర్థిక 2024-25 సంవత్సరము జాబ్ కార్డుల సంఖ్య 2.63 లక్షలు, కూలీల సంఖ్య 4.65 లక్షలు, మొత్తము పనిదినాల సంఖ్య 108.31 లక్షలు, సగటు వేతనము రూ.263.13 చొప్పున 284.83 కోట్ల రూపాయలు వేతానాల రూపములో ఉపాధి హామీ కూలీలకు చెల్లించారు.

ఈ ఆర్థిక సంవత్సరం 2025-26 మొదటి త్రైమాసికంలో భాగంగా ఏప్రిల్ నెలకు 24.62 లక్షలు, మే నెలకు 32.59 లక్షలు, జూన్ నెలకు 10.79 లక్షల మొత్తము 68 లక్షలు పనిదినాలు చేపట్టేల లక్ష్యంగా నిర్దేశించారు.

**ఫీడర్ చానల్ పునరుద్ధరణ :** జిల్లాలో గల సాగునీటి కాలువలలో పూడికతీత కార్యక్రమము చేపట్టి రాబోవు పంట సమయానికి ఆయకట్టు చివరి పొలం వరకు సాగునీరు అందేలా ప్రతి కాలువను పూడికతీత కార్యక్రమము చేపట్టుటకు మొదటి దశగా 93 కిలోమీటర్లు లక్ష్యంగా పెట్టుకున్నట్లు పిడి సలీం భాష తెలిపారు.

### పటిష్ట ప్రణాళికతో పనుల లక్ష్యాలను అధిగమిస్తాం..

**ఉపాధి హామీ పీడీ సలీం భాష..**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఈ విద్యా సంవత్సరం మొదటి త్రైమాసికంలో పెట్టుకున్న లక్ష్యాలను ప్రణాళిక బద్ధంగా అధికమిస్తామని ఉపాధి హామీ పిడీ సలీం భాష తెలిపారు. ఉపాధి హామీలో పంచ ప్రాధాన్యతలుగా నిర్దేశించిన పనులను నిర్దిష్ట గడువులోపు అందరి సహాయ సహకారాలతో పూర్తి చేస్తామని తెలిపారు. క్షేత్రస్థాయిలో తనతోపాటు అధికారులు పర్యటించి ఎప్పటికప్పుడు పనుల ప్రగతిని జిల్లా కలెక్టర్, ప్రభుత్వానికి వివరిస్తామని, అవినీతికి ఆస్కారం లేకుండా ఉపాధి పనులు నిర్వహిస్తామని పిడి సలీం భాష తెలిపారు.

# గ్రామాల్లో సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యం

### -ప్రజలు ఎక్కడా ఇబ్బందులు పడకూడదు - మంత్రి సవిత



పెనుకొండ మేజర్ న్యూస్: గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యత అని మంత్రి సవితమ్మ అన్నారు. సోమందేపల్లి మండలం నాగినాయన చెరువు గుడిపల్లి తుంగోడు ,వెలిదడకల నడింపల్లి పంచాయతీ లోని నాయకులతో మంత్రి సమావేశం నిర్వహించారు. సమావేశంలో గ్రామాల్లో ఉన్న సమస్యల గురించి ప్రస్తావించారు. గ్రామాల వారిగా ఎలాంటి సమస్యలు ఉన్నాయన్నది ఆరా తీశారు. ఇప్పటికే అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసామని మిగిలిన సమస్యలను ప్రధాన్యత వారిగా పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు, గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన ముఖ్య నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తి తీర్చడం కోసం చలివేంద్రాలు ఏర్పాటు




హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో పలు ప్రధాన కూడలిలో ఐదు చలివేంద్రాలు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, కమిషనర్ సంగం శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజల వివిధ పనుల నిమిత్తం పట్టణంలో వస్తూ ఉంటారని వారి దాహార్తి తీర్చడం కోసం చలి వేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మున్సిపల్ కార్యాలయం రహమత్పూర్ సర్కిల్ ఎన్టీఆర్ సర్కిల్ చిన్న మార్కెట్ పాత బిపిఎల్ షోరూం వద్ద ఆర్టీసీ బస్టాండ్ ముందు తదితర ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఇ మోహన్, ఏఈ లు జనార్ధన్ శంకర్, మున్సిపల్ కౌన్సిలర్లు అంజలి రెడ్డి, సతీష్ కుమార్, రాఘవేంద్ర, ఇర్షాద్ అహమ్మద్, మల్లికార్జున, మహాలక్ష్మి, భారతి, నాగేంద్రమ్మ, దుర్గా మంజుల నాగమణి, నాయకులు నవీన్, హరీష్, నాగేంద్ర పాల్గొన్నారు.

# ఎన్ఎస్ గేట్, పాపిరెడ్డి పల్లిలో పోలీస్ పికెట్ ను పరిశీలించిన ఎస్పీ

### - మండలంలో ఎటువంటి గొడవలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త..



రామగిరి మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా రామగిరి మండలం పాపిరెడ్డిపల్లి లో వైకాపా, తెదేప నాయకులు మధ్య వ్యక్తిగత గొడవలు జరిగి ఒక కార్యకర్త హత్యకు దారి తీసిన విషయం తెలిసినదే.. ఈ గొడవలలో కురువ లింగమయ్య తీవ్రంగా గాయపడి మరణించడం జరిగింది. ఈ సందర్భంగా పాపిరెడ్డిపల్లిలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సోమవారం ఎన్ ఎస్ గేట్, పాపి రెడ్డి పల్లి లో ఏర్పాటుచేసిన పోలీస్ పికెట్ ను సత్యసాయి జిల్లా ఎస్పీ రత్నా పరిశీలించారు. మధ్యాహ్నం ఎస్పి పాపిరెడ్డి పల్లి గ్రామంలో పర్యటించి బందోబస్తు పర్యవేక్షించారు. గ్రామంలో డ్రోన్ కెమెరాల ద్వారా పరిస్థితిని సమీక్షించారు. ఎటువంటి గొడవలు తలెత్తకుండా చూసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. మృతుని కుటుంబ సభ్యులకు భరోసా కల్పిస్తూ ఈ కేసును నిష్పక్షపాతంగా విచారణ చేపట్టారు.

# భక్తిశ్రద్ధలతో రంజాన్

### - ఈద్గా మైదానాలలో ముస్లిం ప్రత్యేక ప్రార్థనలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండల వ్యాప్తంగా పవిత్ర రంజాన్ పండుగను ముస్లిం సోదరులు సోమవారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. అన్ని గ్రామ పంచాయతీల్లో ముస్లింలు ఉదయాన్నే ఈద్గా మైదానాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మత గురువులు రంజాన్ పండుగ ప్రాముఖ్యతను వివరించారు. నెలరోజులపాటు కఠినమైన ఉపవాస దీక్షలు ముగించుకుని ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక అయిన రంజాన్ పండుగను జరుపుకున్న ముస్లింలు అల్లా చూపిన మార్గంలో నడవాలని సూచించారు. రంజాన్ సందర్భంగా కక్కలపల్లి క్లస్టర్ పంచాయతీ కార్యదర్శి యు. హిదయాతుల్లా కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి ఈద్ గా కు వెళ్లి ప్రార్థనలు నిర్వహించి, అనంతరం పలువురు పేదలకు దానధర్మాలు చేశారు. ఈద్గా మైదానాల వద్ద ముస్లిం సోదరులు ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. ఈద్గా ల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

### విరాళాలు, నిత్యావసర సరుకులు ఇంటింటా సేకరణతో

# సీతారామ కళ్యాణ మహోత్సవం

### - శ్రీ కోదండ రామస్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని రామ్ నగర్ కొత్తపేట లో వెలసిన శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో ఈ నెల నాలుగవ తేదీ నుండి ఆరవ తేదీ వరకు శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుకలను నిర్వహించుటలో భాగంగా ఇంటింటా విరాళము, నిత్యావసర సరుకులను ప్రజలను భాగస్వాములతో శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పామిశెట్టి కృష్ణయ్య, ఉపాధ్యక్షులు చందా రామాంజనేయులు, పూజారి ఆదినారాయణ, కార్యదర్శి రంగన్న వెంకట రమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ తోపాటు సభ్యులు, భక్తాదులు, రాంనగర్, కొత్తపేట, కాలనీ ప్రజలు అందరూ ఇంటింటా కుటుంబాల వద్దకు ప్రజలు ఇచ్చిన నగదు, నిత్యావసర సరుకులను విరాళాలుగా తీసుకోవడం జరుగుతోందని తెలిపారు. గత 26 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే ఆలయ 26వ వార్షికోత్సవమును కూడా ఘనంగా నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు. ఈ సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుకలు 4వ తేదీన ధ్వజారోహణం, 5వ తేదీన ఎదురుకోళ్ల కార్యక్రమం, 6వ తేదీన కళ్యాణంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ ఆలయం 30/4/98 వ తేదీన శంకుస్థాపన, 25/4/99 వ తేదీన విగ్రహ ప్రతిష్ట, కల్యాణోత్సవం జరిగిందని తెలిపారు. కళ్యాణోత్సవ వేడుకలకు రూ. 25,000ల నుండి 100 రూపాయల వరకు విరాళాలు సేకరించడం జరిగిందన్నారు. భక్తాదులు కూడా బెల్లము, బియ్యము, కందిబేలు, శనగబేలు, రవ్వ, పామాయిల్, పాలు, పెరుగు తదితర నిత్యావసర సరుకులు వారి శక్తి కొలది ఇవ్వడం జరిగిందన్నారు. దాతలు, భక్తాదులు, ఎవరైనా సరే కళ్యాణ మహోత్సవ వేడుకలకు తమకు తోచిన సరుకులు గాని నగదు కానీ ఈనెల ఆరవ తేదీ వరకు ఇవ్వవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శులు పూజారి లక్ష్మీనారాయణ, పామిశెట్టి చిన్న శ్రీనివాసులు, హరి, రాము, కోశాధికారి రాముడు సహాయ కోశాధికారి హరికృష్ణ, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు, గౌరవ సలహా మండలి, ఉత్సవ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

### - ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జేసీ



తాడిపత్రి మేజర్ న్యూస్: పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని తాడిపత్రి పట్టణం లో చిన్న, పెద్ద తేడా లేకుండా సంతోషకరమైన వాతావరణంలో ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. మసీదుల్లో మతపెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ సందేశాన్ని వినిపించి ప్రతిఒక్కరూ మహ్మద్ ప్రవక్త చూసిన మార్గాన్ని అనుసరించాలని సూచించారు. ప్రతివ్యక్తి దానగుణం కలిగి ఉండాలని, తనకు ఉన్నదాంట్లో దానం చేయడమే గొప్పలక్ష్యంగా భగవంతుడు పేర్కొన్నారని గుర్తుచేశారు. అనంతరం తమ పితురుల సమాధుల వద్దకు వెళ్లి నివాళి అర్పించారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి పర్యవేక్షణలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

**ఈద్ ముబారక్ బాయ్... ఎమ్మెల్యే జేసీ**

ఈద్ ముబారక్ బాయ్ అంటూ ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ముస్లిం సోదరులకు అ లింగనము చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగ సందర్భంగా జేసీ నివాసానికి పెద్ద ఎత్తున చేరుకున్న ముస్లింలను ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, ముస్లిం మత పెద్దలతో పండుగ నిర్వహణ సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా ఎమ్మెల్యే జేసి మాట్లాడుతూ రంజాన్ మాసంలో నిర్వహించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో మతసామరస్యం, ఆనందం వెల్లి విరిశాయని అన్నారు. అలాగే మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి, జెసి పవన్ కుమార్ రెడ్డి ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# మామిడి చెట్లకు నిప్పు పెట్టిన దుండగులు

### - చేతికొచ్చిన పంట నష్టపోయానని రైతు నాగేంద్ర ఆవేదన - పంట నష్టాన్ని పరిశీలించిన తహశీల్దార్, నాయకులు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలం చియ్యేడు గ్రామానికి చెందిన దళిత రైతు బూడిద నాగేంద్ర కు చెందిన మామిడి తోటకు శనివారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో కొందరు దుండగులు నిప్పు పెట్టారు. ఈ మంటలలో దాదాపు 15 మామిడి చెట్లు అగ్నికి పూర్తిగా దహనమయ్యాయి. మామిడి చెట్ల తో పాటు బోరెవెల్, డ్రిప్ పరికరాలు, కేబుల్ వైరు, వ్యవసాయ పరికరాలు కూడా కాలిపోయాయి. సమాచారం తెలిసిన వెంటనే అనంతపురం రూరల్ తహసీల్దార్ మోహన్ కుమార్ వీఆర్వో వేణుగోపాల్ రెడ్డి, ఎంపీఈఓ శ్రావణీ, సిబ్బందితో కలిసి చియ్యేడు గ్రామానికి వెళ్లి మామిడి తోటను పరిశీలించి బాధిత రైతును వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతు దళిత నాగేంద్ర అధికారులతో పది సంవత్సరాలుగా ఎంతో కష్టపడి మామిడి చెట్లు సాగు చేశామని, తోటే మాకు జీవనాధారం అని, ప్రస్తుతం మామిడి పంట చేతికి వచ్చే సమయమని, పంట బాగా దిగుబడి ఉన్న సమయంలో ఓర్వలేని కొందరు ఉద్దేశపూర్వకంగా మామిడి చెట్లకు నిప్పు పెట్టారని, 15 మామిడి చెట్లు పూర్తిగా కాలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తమకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని రైతు నాగేంద్ర కోరారు. మామిడి తోటను ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నేరమెట్ల ఎల్లన్న మాట్లాడుతూ సంఘటనకు కారణం అయిన నిందితులను గుర్తించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ప్రకారం కఠినంగా శిక్షించాలని, ఇప్పటికే అనుమానితులపై ఇటుకులపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారన్నారు. చియ్యేడు గ్రామ తెలుగుదేశం నాయకులు చిన్న గొర్ల సాయినాథ్ రెడ్డి కాలిపోయిన మామిడి తోటను పరిశీలించి మాట్లాడుతూ మామిడి తోటకు నిప్పు పెట్టడం చాలా బాధాకరమని, మన్నారు. కార్యక్రమం లో చియ్యేడు కృష్ణారెడ్డి, ముష్టూరు రమేష్ మాదిగ విద్యార్థి నాయకుడు నగేష్, అడ్వకేట్ అంకె శ్రీనివాసులు, మందల చంద్ర శేఖర్, బాధిత రైతు బూడిద నాగేంద్ర, గ్రామస్థులు నరసింహులు, అదెన్న, నల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా మోదాలో బైలాంజనేయ స్వామి ఉరుసు

పరిగి మేజర్ న్యూస్: మండల పరిధిలోని మోద గ్రామంలో వెలసిన బైలాంజనేయ ఉరుసు ఘనంగా జరిగింది. ఉగాది పండుగ పర్వదినం సందర్భంగా మొదటి రోజు మోద గ్రామంలో వెలిసిన ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఉరుసు నిర్వహించడం గత కొన్ని ఏళ్లుగా వస్తున్న ఆనవాయితీ. సాయంత్రం ఆలయం వద్ద ఉరుసు అవగానే శ్రీ సీతారాముల విగ్రహాలను సేవారతంపై గ్రామంలో ఊరేగించారు. ఉరుసుకు వచ్చిన భక్తులకు అన్నదానం, మజ్జిగ వంటిసౌకర్యాలను ఆలయ కమిటీ వారు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మాజీ ఎంపిటిసి పూజన్న, కుమార్, శివ, మారుతి రెడ్డి, మోహన్, రవి, లక్ష్మణ్, డెకరేషన్ అంజనప్ప పెద్ద ఎత్తున చుట్టుపక్కల గ్రామాల నుంచి నుంచి భక్తులు పాల్గొన్నారు.

## అన్నదమ్ముల ఘర్షణ.. ఒకరి మృతి

లేపాక్షి, మేజర్ న్యూస్:మండల కేంద్రంలో ఆదివారం అర్ధరాత్రి అన్నదమ్ముల మధ్య జరిగిన ఘర్షణలో ఒకరు మృతి చెందిన ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. ఎస్సై నరేంద్ర వివరాల మేరకు..వీఆర్ఏ రామాంజనేయులును అతని తమ్ముడు అశ్వర్థ మద్యం తాగి తగాదా పెట్టుకుని మెట్ల మీద నుంచి తోసేశాడన్నారు. దీంతో వీఆర్ఏ ఇంటి పై నుంచి కిందపడి తో తీవ్ర గాయాలపాలయై మృతి చెందినట్లు సమాచారం . కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేంద్ర వివరించారు.

## లేపాక్షిలో నల్ల బ్యాడ్జీలతో ముస్లింల నిరసన



లేపాక్షి, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం తీసు కువచ్చిన వక్ఫ్ బోర్డు బిల్లును రద్దు చేయా లని డిమాండ్ చేస్తూ సోమవారం రంజాన్. పర్వదినం నీ పురస్కరించుకొని ముస్లిం మైనార్టీలు నల్ల బ్యాడ్జీలు ధరించి లేపాక్షిలో నిరసన వ్యక్తం చేశారు. ప్రార్థనల కోసం ఈద్గా మైదానానికి వెళ్లే క్రమంలో నిరసన వ్యక్తం చేశారు. ఎటు వంటి ఘటనలు జరగ కుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: నెల రోజులు ఉపవాస దీక్షలు ఉన్న ముస్లిం సోదరులు సోమవారం భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఓడిసి తో పాటు వివిధ గ్రామాల్లో ఉన్న ముస్లింలు ఈద్గా, మసీదులు వద్దకు వెళ్లి సోమవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం మత పెద్దలు, ముస్లింలు, నమాజ్ చదువుకుని భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు నిర్వహిం చుకున్నారు. ప్రార్థనల అనంతరం ముస్లింలు ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## కోతుల గుట్ట గ్రామంలో అండర్ 17 క్రికెట్ టోర్నమెంట్



మడకశిర మేజర్ న్యూస్: మండల పరిధిలోని కోతలగుట్ట గ్రామంలో ఉగాది పండుగ సందర్భంగా అండర్ 17 క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు. ఈ టోర్నమెంట్ లో భాగంగా సోమవారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్ లో బుల్లాసముద్రం జట్టు కోతులగుట్ట జట్టు తలపడగా కొతులగుట్ట జట్టుపై బుల్లసముద్రం జట్టు 20 పరుగుల తేడాతో విజయం సాధించి టోర్నమెంట్ లో విజేతగా నిలిచింది.. అనంతరం ఇరుజట్లకు టోర్నీ నిర్వాహకులు గంగాధర్, ప్రసన్న, తేజు, నారాయణ కలసి ఇరుజట్లకు బహుమతులు అందజేశారు.

## నాడు తండ్రి పాపన్న నేడు కూతురు రామలక్ష్మమ్మతో రామాలయం అభివృద్ధికి తోడ్పాటు

### - భక్తుల సౌకర్యార్థం వాటర్ ట్యాంక్ నిర్మాణం



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపం లోని వాల్మీకి రామాలయం దేవాలయంలో సోమవారం భక్తుల సౌకర్యార్థం ట్యాంకును నిర్మించడం జరిగిందని గొర్ల రామలక్ష్మమ్మ తెలియజేశారు ఆమె మాట్లాడుతూ గతంలో మా తండ్రిగారైన పాపన్న దేవాలయ అభివృద్ధికి కృషి చేశారని తన వంతుగా రామాలయం అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్నానని, తన కుమారుడు సాకే చైతన్యకుమార్ జ్ఞాపకార్థంగా భక్తాదులకు ఉపయోగకరంగా ఉండేందుకు వాటర్ ట్యాంక్ నిర్మించడం జరిగిందని తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పాటు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ గొర్ల రవికుమార్ వైస్ ప్రెసిడెంట్ అగ్రహారం కేశవ గౌరవ సలహాదారులు కనుముక్కల కేశప్ప అంగజాల శ్రీనివాసులు తలమర్ల శ్రీనివాసులు గొర్ల ఓబులపతి మానేని బాలరాజు నీరు గుట్టి కేశప్ప తదితరు వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు

### - మున్సిపల్ చైర్ పర్సన్ రమేష్, టిడిపి జిల్లా అధ్యక్షులు వడ్డే అంజినప్ప

హిందూపురం మేజర్ న్యూస్:- పురపాలక సంఘం పరిధిలోని ఆల్ హి లాల్ ఈద్గా నందు సోమవారం ముస్లింలు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో హిందూపురం మున్సిపల్ చైర్ పర్సన్ డి ఈ రమేష్, శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లకుంట అంజన్నప్ప, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేస్తూ, ఖురాన్ పఠనం, ప్రార్థనలతో రంజాన్ మాసం పూర్తి చేసుకొన్న ముస్లింలందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్న అన్నారు . అదేవిధంగా రంజాన్ మాసం పూర్తిగా క్రమశిక్షణ తో కుడుకున్నదని మితాహారం ఉపవాసం శారీరిక మానసిక రుగ్మతుల తొలగించే అద్భుతమైనటువంటి ఆధ్యాత్మిక జీవన విధానమని పేర్కొన్నారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు అవలంబిస్తే విధానాలు దానగుణం దయాగుణం సమాజంలో మార్పులకు అద్దం



పడుతుందని తెలియజేశారు అందరికీ ఆ అల్లా ఆయు ఆరోగ్యాలు ప్రసాదించి, మీరు అనుకొన్న అన్ని పనులను నెరవేర్చాలని మనసార కొరుకుంటున్నానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ టీడీపీ పట్టణ అధ్యక్షుడు అమర్ నాథ్, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు శివశంకర్, ఎన్.బి.కె ఫ్యాన్స్ అధ్యక్షులు హెచ్ ఎన్ రాము, అంజాద్, సనవల్ల, టీడీపి నాయకులు , ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు



గాండ్ల పెంట, మేజర్ న్యూస్ : గాండ్లపెంట మండల వ్యాప్తంగా ఉన్న ముస్లింలు సోమవారం రంజాన్ పర్వదిన వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. గాండ్లపెంట మండల కేంద్రంలో పాటు వివిధ గ్రామాల్లో ఉన్న ముస్లిం లు పెద్ద ఎత్తున ఈద్గాల వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనల నిర్వహిం చారు. ప్రార్థనల అనంతరం ముస్లింలు ఒకరినొకరు ఆ లింగనం చేసుకొని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

## ఉదుగూరు శ్రీ కెంచమాంభ దేవికి ప్రత్యేక పూజలు



అమరాపురం, మేజర్ న్యూస్: మండల పరిధిలోని ప్రసిద్ధి చెందిన ఉదుగూరు శ్రీ కెంచమాంభదేవి కి సోమ వారం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఉగాది పర్వదినం సందర్భంగా ఉదయం అమ్మవారికి వివిధ అభిషేక ములు, కుంకుమర్చనలు నిర్వహించి, అనంతరం అమ్మవారిని ప్రత్యేక పుష్పాల తో వారు అలంకరించారు. అనంతరం అమ్మవారికి అర్చకులు నైవేద్యం సమర్పించి, మహా మంగళ హారతి కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలను అర్చకులు అక్కడికి వచ్చిన భక్తులకు అందజేశారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన డిఎస్పి



కదిరి, మేజర్ న్యూస్: పట్టణ సమీపంలోని హిందూపురం రోడ్డు లోని గట్ల వద్ద డిఎస్పి కార్యాలయం వద్ద కదిరి డిఎస్పి శివన్నారాయణ స్వామి చలివేంద్రాన్ని సోమవారం ప్రారం భించారు. అనంతరం డిఎస్పీ మాట్లాడుతూ వేసవి ప్రారంభమైం దని ఎండలు విపరీ తంగా కాస్తున్నాయని తెలిపారు. దీనితో తాగునీటికై ప్రయా ణికులు, వాహన దారులు, బాటసారు ల సౌకర్యార్థం చల్లని తాగునీటిని ఏర్పాటు చేసుకున్నట్లు పేర్కొన్నారు. వేసవి ముగిసే వరకు ఈ చలివేంద్రం పోలీసులు కొనసాగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేడ్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమిపూజ



గుడిబండ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని, మోపురుగుండ్లు గ్రామంలో సోమవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమిపూజ నిర్వహించినట్లు గుడిబండ సింగల్ విండో మాజీ అధ్యక్షుడు చంద్రశేఖర్ తెలిపారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విగ్రహదాత కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి దాతృత్వంతో మోపురుగుండు గ్రామంలో అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకెట్ లు దివాకర్, లోకేష్, ఎఎల్ శివ, జె. మూర్తి, మహాలింగప్ప, పునీత్, బజ్జప్ప, రవికుమార్, నరసింహమూర్తి, గిరి తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపి నాయకులపై అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలి

### - జిల్లా వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు జమ్మానిపల్లి నరసింహమూర్తి డిమాండ్

**మడకశిర, మేజర్ న్యూస్:** వైయస్సార్సీపి నాయకులపై అక్రమంగా నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మనిపల్లి నరసింహమూర్తి కూటమి ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,. గత రెండు రోజుల క్రితం లో స్థానిక ఉప ఎన్నికలలో భాగంగా రామగిరి ఎంపీపీ ఉప ఎన్నిక లో వైయస్సార్ పార్టీ గుర్తుపై గెలిచినటువంటి ఎంపీటీసీలను కూటమి ప్రభుత్వం పోలీసుల సమక్షంలో వారు వైయస్సార్ పార్టీ ఎంపీటీసీలను అదుపులో ఉంచుకొని ఎలక్షన్ జరగనీయకుండా అడ్డంకులు సృష్టిస్తూ, భయభ్రాంతులకు గురి చేస్తున్న సందర్భంలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు ఉషాశ్రీ చరణ్ అక్కడికి వెళ్లి వైసీపీ ఎంపీటీసీ లను పోలీసుల అదుపులో ఎందుకు ఉంచుకు న్నారని అక్కడ ఎంపీపీ ఎలక్షన్ జరగాలి అని ప్రశ్నించినందుకు



వైఎస్ఆర్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీ చరణ్, ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అదేవిధంగా రాప్తాడు నియోజకవర్గం స్థానిక నాయకుల పై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించడం చూస్తే విడ్డూరంగా ఉందని ఆయన తెలిపారు. వైసీపీ నాయకులపై అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని సత్య సాయి జిల్లా వైయస్సార్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జిమ్మానిపల్లి నరసింహమూర్తి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆ రెడ్ల కబంధహస్తాల్లో
# సికెపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయం..

- రాజకీయంగా సున్నితమైన నియోజకవర్గంలో వారి అనుమతి ఉంటేనే రిజిస్ట్రేషన్...
- కూటమి ప్రభుత్వంలోనూ ఆ రెడ్లదే హవా - కూటమి నేతలైనా సరే ఇక్కడ డోంట్ కేర్...
- సబ్ రిజిస్ట్రార్ నాయక్ మరోకోణం
- డిఆర్.. డిఐజి... ఐజికి చేరుతున్న ముడుపులు..? హవ్వ ఇది వాస్తవమేనా..!!!

**అనంతపురం మేజర్ న్యూస్ :** పేరుకు మాత్రమే అది రాజకీయంగా రాష్ట్రంలోనే సున్నితమైన నియోజకవర్గం. ఇక్కడ నిత్యం వైసిపి.. టిడిపి నేతల మధ్య వర్గ పోరు జరుగుతుందన్నది పెద్ద ఎత్తున ప్రచారం. అప్పుడప్పుడు కొన్ని సంఘటనలు కూడా ఈ ప్రచారాన్ని రూడి చేస్తుంటాయి. అయితే ఎంతో సున్నితమైన నియోజకవర్గంగా చెప్పుకునే రాప్తాడు నియోజకవర్గంలోని సికె పల్లి రిజిస్ట్రార్ కార్యాలయం మాత్రం ఇందుకు అతీతంగా ఉంది. సహజంగా ఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆ పార్టీ నేతల మాటకు బలం పెరుగుతుంది. అయితే కూటమి ప్రభుత్వం లో కూడా వైసిపి వాసనలే అన్న ఆరోపణలకు నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తోంది ఈ కార్యాలయం.




### ఆ రెడ్ల కబంధహస్తాల్లో..

ఆ రెడ్ల కబంధహస్తాల్లో సికేపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కునారిల్లుతోంది. ఈ కార్యాలయంలో ఏ పనులు జరగాలన్న ఆ రెడ్ల అనుమతి తప్పనిసరి అన్నట్టుగా మారిందన్న ఆరోపణలు రోజురోజుకీ మరింత బలపడుతున్నాయి. ఇక్కడ ఏ పనులు జరగాలన్న వారి కనుసన్నల్లోనే. కూటమినేతలైనా సరే వారికి రిజిస్ట్రేషన్ కావాలన్నా.. చివరికి నకలు పొందాలన్నా.. ఆ రెడ్లు తల ఊపకపోతే వీరి పనులు సైతం ఇక్కడి అధికారులు చేయడం లేదన్న వాదనలు వాస్తవ రూపం దాలుస్తున్నాయి. సున్నితమైన నియోజకవర్గంలో గత ఎన్నికల సమయంలో కూటమి ఓటమి కోసం కాలికి బలపం కట్టుకొని మరి మండలమంతా పర్యటించి ప్రచారం చేసిన రెడ్లే కూటమి ప్రభుత్వంలో పెత్తనం చలాయించడాన్ని కూటమి వర్గాలే జీర్ణించుకోలేక పోతున్నాయన్నది నిష్టూర సత్యం.




### డిఆర్.. డీఐజీ.. ఐజికి ముడుపులు చేరుతున్నాయా..? హవ్వ ఇది వాస్తవమేనా..!!

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ప్రధానంగా అనంతపురం రామ్ నగర్, సికేపల్లి, యాడికి సబ్ రిజిస్టార్ కార్యాలయాలనుండి పెద్ద ఎత్తున ముడుపులు అందుతున్నాయని ఆయా కార్యాలయ వర్గాలే అంటున్నాయి. కొందరు రైటర్లు సైతం ఈ విషయాన్ని బాహటంగానే చర్చిస్తూ ఉండడం గమనార్హం. మరి ఇందులో వాస్తవమెంత.. మరో పరిశోధన కథనంలో తెలుసుకుందాం.

### ఆ నాయక్ మరో కోణం వెలుగులోకి..

సబ్ రిజిస్ట్రార్ గా ఇక్కడ గతంలో పనిచేసిన ఆ నాయక్ మరో కోణం తాజాగా వెలుగులోకి నేటి దినపత్రిక సూర్య తీసుకురాబోతోంది. ఆయన వెన్నుండే వెనక షాడో గా టేబుల్ కింద లావాదేవీలు అన్ని చక్కబెడుతున్న వ్యవహారాన్ని ఆధారాలతో పాటు పాఠకుల ముందు ఉంచబోతోంది. నాయక్ లీలలు ఒక్కొక్కటిగా విడమరిచే ప్రయత్నం చేస్తాం.




జనం కోసమే సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లా
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి

# అరాచక శక్తులను ఉక్కుపాదంతో అణచివేస్తాం..

### - మంత్రి ఎస్ సవిత

పెనుకొండ మేజర్ న్యూస్: రాజకీయ, వ్యక్తిగత కక్షల పేరుతో సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, అరాచక శక్తులను ఉక్కు పాదంతో అణచివేస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత హెచ్చరించారు. వ్యక్తిగత ఘర్షణలకు రాజకీయ రంగు పులిమి సమాజంలో అల్లకల్లోలం సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అభివృద్ధికి, సంక్షేమానికి విఘాతం కలిగిస్తూ, హత్యలకు, దౌర్జన్యాలకు పాల్పడిన వారు ఎంతటివారైనా ఉపేక్షించొద్దని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ వి.రత్నకు మంత్రి సవిత ఆదేశించారు. రామగిరి మండలం పాపిరెడ్డి పల్లిలో జరిగిన వ్యక్తిగత ఘర్షణలో కురుబ లింగమయ్య గాయపడి, అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలిసిందే. లింగమయ్య



మృత దేహాన్ని స్వగ్రామానికి తీసుకొస్తుండగా, మార్గం మధ్యలో మంత్రి సవిత పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఘర్షణలో లింగమయ్య మృతి చెందడం బాధాకరమన్నారు. మృతుని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన ఘటనకు రాజకీయ రంగు పులమడం సరికాదన్నారు. ఈ మేరకు సోమవారం మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు. విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు నాయుడు పాలనా దక్షతతో ఇపుడిపుడే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా జోరందుకున్నాయన్నారు. ఇటువంటి సమయంలో సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం సరికాదన్నారు. రాష్ట్రంలో ఫ్యాక్షన్ రాజకీయాలకు తావే లేదన్నారు. అరాచక శక్తులను ఉక్కు పాదంతో అణచివేస్తామని హెచ్చరించారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ, సమాజంలో అశాంతికి కారణమయ్యే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ రత్నను మంత్రి సవిత ఫోన్లో ఆదేశించారు. అరాచక శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి గాసిప్ లూ నమ్మొద్దని, ప్రభుత్వానికి, పోలీసులకు సహకరించాల ని మంత్రి సవిత కోరారు.



# ఘనంగా జ్యోతుల మహోత్సవం..

పరిగి మేజర్ న్యూస్: మండలం పరిధిలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామం నందు చౌడేశ్వరీ దేవి జ్యోతుల మహోత్సవం సంబరంగా సాగింది.చౌడేశ్వరీ దేవి జ్యోతుల మహోత్సవంగ్రామస్తుల ఆధ్వర్యంలో జ్యోతుల ఊరేగింపు చౌడేశ్వరీ దేవి జ్యోతులు నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా రామలింగ చౌ డేశ్వరీ దేవి ఆలయాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉ దయం మేళతాళాల మధ్య ఊరేగించారు. వీధుల్లో జ్యోతులను భజనలు, బాజాభజింత్రీలతో ఊరేగించారు. చౌడేశ్వరి దేవి ఆలయానికి జ్యోతులను చేర్చారు. . జ్యో తుల ఉత్సవాలను తిలకించేందుకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. పెద్దిరెడ్డిపల్లి గ్రామమంతా అమ్మవారి నామస్మరణతో మార్మోగింది.ఈ కార్యక్రమంలో పరిగి మండల టిడిపి నాయకులు ఎస్ఎన్ గోవిందరెడ్డి, మారుతి ప్రసాద్, సోమప్ప, ప్రవీణ్ రెడ్డి, ఆనంద్, అక్కులప్ప, జూలా రెడ్డి, నాగేంద్ర, నాగరాజు, శివ హేమంత్, అశోక్ టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్దిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## సామాజిక సేవకుడు బిసాతి భరత్‌ను అభినందించిన మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాకు చెందిన సామాజిక సేవకుడు బిసాతి భరత్ సోమవారం న్యూఢిల్లీలో దేశ 14 వ రాష్ట్రపతి, జమిలి ఎన్నికల కమిటీ చైర్మన్ రామ్ నాథ్ కోవింద్ ను అధికారిక నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గత 12 సంవత్సరాలుగా బిసాతి భరత్ చేసిన సామాజిక సేవలను మాజీ రాష్ట్రపతి అడిగి తెలుసుకున్నారు. గత 12 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు జాతీయ సేవా పథకం వాలంటీర్ నుంచి నెహ్రూ యువ కేంద్రం జిల్లా యువ అధికారిగా, ప్రగతి పథం యూత్ అసోసియేషన్ వ్యవస్థాపకుడిగా ఎంతో మంది యువతకు వ్యక్తిత్వ వికాసం, గ్రామాలలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు బిసాతి భరత్ వివరించారు. డిజిటల్ ఇండియా, మై గవర్నమెంట్, వంటి ఎన్నో రకాల కేంద్ర ప్రభుత్వాలకు సంబంధించిన విషయాలను మారూముల గ్రామాలలో యువత కు, ప్రజలకు చేసిన సేవలను మాజీ రాష్ట్రపతికి వివరించారు.

బిసాతి భరత్ నిర్వహించిన యూత్ పార్లమెంట్, పర్యావరణ పరిరక్షణ, రక్తదాన శిబిరాలు, జాతీయ యువజన పాలసీ 2021 రూపకల్పన, కేంద్ర ప్రభుత్వ పథకాలు పై అవగాహన కార్యక్రమాలు, వికసిత భారత సంకల్ప యాత్ర, మేరీ మట్టి మేర దేశ, సంకల్ప సిద్ధి, కెరీర్ గైడెన్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్, నాయకత్వ లక్షణాలు, లైఫ్ స్కిల్స్ కార్యక్రమాలు గురించి తెలుసుకొని ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.బిసాతి భరత్ ఆధ్వర్యంలో జమిలి ఎన్నికల పై అన్ని రాజకీయ పార్టీలకు చెందిన పార్లమెంట్ సభ్యులు , అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులను కలిసి జమిలి ఎన్నికల కి మద్దతుగా సంతకాల సేకరణ చేసినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు . రాష్ట్రపతి అవార్డు, జాతీయ యువ అవార్డు, మైగవ్ అవార్డు, ప్రిన్సెస్ దయానా అవార్డు, ఐక్యరాజ్య సమితి అవార్డు అందుకున్న సందర్భంగా అభినందించారు. ఇలాంటి ఎన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి ఇంకా ఉన్నత పదవులు స్వీకరించి వికసిత భారత దేశం కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువ అవార్డు గ్రహీత శివకుమార్ , విశాలాక్షి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నిలయ అగర్వాల్ పాల్గొన్నారు.

## మౌలానా హారం రషీద్ అష్రఫీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



అనంతపురం మేజర్ న్యూస్ : మండువేసవిలో పాదాచారుల దాహార్తిని తీర్చేందుకు నీలిమ సర్కిల్లో మౌలానా అరుణ్ రషీద్ అష్రఫీ చేతుల మీదుగా చలివేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ప్రజల దాహం తీర్చేందుకు దాతలు అనిల్ కుమార్ గౌడ్ సౌజన్యంతో ఈ చలివేంద్రం ప్రారంభమైంది.

## శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు..



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం నాగలగుడ్డం గ్రామ సమీపంలో వెలసిన పురాతన శివాలయంలో శివునికి, నందీశ్వరునికి మరియు శ్రీ ఆంజనేయ స్వామి మూల విరాట్ కి సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు గ్రామస్థులు తెలియజేశారు. పురాతన శివలింగంనకు ప్రత్యేక అభిషేకాలు,ప్రత్యేక కుంకుమార్చన, అన్నాభిషేకం, పాల అభిషేకాలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా దాసరి వెంకట రమణ మరియు పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ ప్రతి సోమవారం కూడా స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు పూజలలో పాల్గొన్న భక్తాదులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

# పన్ను వసూళ్లలో జిల్లాలో తాడిపత్రిది మొదటి స్థానం

### – ప్రభుత్వ 50 శాతం వడ్డీ రాయితీతో 89 లక్షలు పన్ను వసూలు





తాడిపత్రి మేజర్ న్యూస్ :తాడిపత్రి మున్సిపాలిటీ పన్ను వసూలు చేయడంలో అనంతపురం జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిందని కమిషనర్ సబ్బి శివరామకృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్థిక సంవత్సరం మార్చి31 సోమ వారం ముగింపుతో రంజాన్ సెలవు దినం కూడా ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి రూ. 35 లక్షలు వసూలైనట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన 50 శాతం వడ్డీ తగ్గింపు తో పన్ను చెల్లింపుదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నట్లు తెలిపారు. మొత్తం మున్సిపాలిటీ లో ఆస్తిపన్ను డిమాండ్లు రూ. 11 కోట్ల26 లక్షలు ఉండగా రూ. 8 కోట్ల 90 లక్షలు వసూలు అయింది. నీటి పన్ను డిమాండ్ లో రూ. 4 కోట్ల87 లక్షలు ఉండగా రూ.2 కోట్ల60 లక్షలు వసూలుఅయినట్లు ఆయన తెలిపారు. అలాగే ప్రభుత్వం ఇచ్చిన 50 శాతం వడ్డీ రాయితీ ఉపయోగించుకున్న 1447 మంది తో మొత్తం రూ.89 లక్షలు వసులు అయినట్లు ఆయన తెలిపారు.ఈ పన్ను వసూలు ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి సహకారంతోనే జిల్లాలో మొదటి స్థానం నిలిచినట్లు మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ తెలిపారు.

# మనసున్న మారాజు పవన్ కళ్యాణ్..

**– గతంలో ధర్మవరం నియోజకవర్గం గొట్లూరు గ్రామానికి చెందిన కౌలు రైతు హలీమా కుటుంబానికి అండగా లక్ష రూపాయల ఆర్థిక సహాయం**

**– హలీమా కుటుంబాన్ని గుర్తుపెట్టుకుని రంజాన్ తోఫా పంపిన జనసేన అధినేత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

**– హలీమా పట్టుచీర, రూ. 25 వేలు ఆర్థిక చేయూత, పండ్లతో రంజాన్ తోఫా**

**– గొట్లూరు గ్రామానికి వెళ్లి స్వయంగా అందజేసిన జనసేన అధ్యక్షులు, అహుడ చైర్మన్ టి.సి.వరుణ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి**





**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి** : ఇచ్చిన మాటను నిలుపుకుంటూ ఎప్పటికప్పుడు తన నిబద్ధతను చాటుకుంటున్న పవన్ కళ్యాణ్ మనసున్న మారాజు అని మరోసారి చాటారు. గతంలో ధర్మవరం నియోజకవర్గం గొట్లూరు గ్రామానికి చెందిన కౌలు రైతు హలీమా కుటుంబానికి అండగా లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అదేవిధంగా హలీమా కుటుంబాన్ని గుర్తుపెట్టుకుని మరి జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రంజాన్ తోఫా పంపించారు. అలిమకు పట్టుచీర, 25000 ఆర్థిక చేయూత, పండ్లతో కూడిన రంజాన్ తోఫాను గొట్లూరు గ్రామానికి వెళ్లి స్వయంగా జనసేన అధ్యక్షులు, అహుడ చైర్మన్ టీ.సీ.వరుణ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డిలు అందజేశారు. హలీమా కుటుకుటుంబానికి జనసేన అండగా నిలుస్తుందని పవన్ కళ్యాణ్ భరోసా ఇచ్చినట్లు జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్, చిలకం మధుసూదన్ రెడ్డిలు తెలిపారు. పవన్ కళ్యాణ్ గుర్తుపెట్టుకుని రంజాన్ తోఫా పంపుతారని ఊహించలేదని సంబరమాశ్చర్యంలో హలీమా కుటుంబ సభ్యులు మునిగిపోయారు. జననేత ఆదరణను మరిచిపోలేవని వ్యాఖ్యానిస్తూ.. ఆనందభాష్పాలతో రంజాన్ తోఫా అందుకున్నారు. కష్టాల్లో ఉన్న తమను గుర్తుపెట్టుకుని మరి ఆదరిస్తున్న మనసున్న మారాజు పవన్ కళ్యాణ్ అంటూ కృతజ్ఞతలు తెలిపారు. సర్వ మతాలను గౌరవించడమే సనాతన ధర్మం అని పవన్ కళ్యాణ్ మరోసారి విస్పష్టం చేశారని రాజకీయ వర్గాలు అంటున్నాయి. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, నగర ఉపాధ్యక్షులు గ్రంధి దివాకర్, జిల్లా కార్యదర్శులు సంజీవ రాయుడు, రాపా ధనంజయ, జిల్లా సహాయ కార్యదర్శిలు అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, నగర ప్రధాన కార్యదర్శి హుస్సేన్, నగర కార్యదర్శులు లాల్ స్వామి, కుమ్మర మురళి, సంపత్, వల్లంశెట్టి వెంకటరమణ, నాయకులు మహేష్, శ్రీకాంత్ రెడ్డి, మల్లీ, బాబు, రమణ, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ తోఫా పంపిణీ..




తాడిపత్రి మేజర్ న్యూస్ : ఆత్మీయత, మత సామరస్యానికి రంజాన్ ప్రతీక అని హబీబ్ హుసేన్ బాషా అన్నారు. రంజాన్ పర్వదినంను పురస్కరించుకొని పట్టణ%శ%లోని కాలువ గడ్డ వీధిలో మహబూబ్ ఏ సుబహాని వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం రంజాన్ తోఫాను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముస్లిం మత పెద్దలు హయత్ భాష మరియు నేతాజీ స్కూల్ కరస్పాండెంట్ దస్తగిరి హాజరయ్యారు. ఇందులో భాగంగా 40 ముస్లిం కుటుంబాలకు నిత్యవసర సరుకులు ట్రస్ట్ ప్రెసిడెంట్ హబీబ్ హుస్సేన్ భాష పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పవిత్ర రంజాన్ మాసంలో పాటించే ఉపవాస దీక్షలు ఎంతో భక్తి శ్రద్ధలతో పాటిస్తారని, అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరికీ ఉండాలని కోరారు.నేడు రంజాన్ పండుగను జరుపుకొంటున్న ముస్లింల కు ప్రతి ఒక్కరికి రంజాన్ శుభాకాంక్షలుతెలిపారు.



## డాక్టరేట్ పొందిన పెద్దన్నను సన్మానించిన ప్రజా సంఘాలు

కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల కేంద్రంలో తమిళనాడు ఆసియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీలో డాక్టరేట్ పొందిన పెద్దన్నను శాలువా కప్పి పూలమాలలు వేసి చాల ఘనంగ సన్మానించడం జరిగింది. ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ వికలాంగుడైన గత 30 సంవత్సరాల కాలం నుండి ఎంతో ఓర్పు సహనముతో ప్రజల సంక్షేమమే ప్రజాసేవే తన ఊపిరిగ భావించి ఎన్నో అష్ట కష్టాలకు ఎంతో ఓర్పు నేర్పులతో ప్రజల సంక్షేమ కొరకు వికలాంగుల కొరకు విద్యార్థుల కొరకు మహిళల్లో చైతన్యం తీసుకురావడానికి వికలాంగులు సమాజంలో గౌరవింపబడే విధంగ ఎన్నో పోరాటాలు చేసిన వికలాంగుడు పెద్దన్నను తమిళనాడు ఆసియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ వారు గుర్తించి ఆయన సేవలను సమాజానికి మరింత తెలిపే విధంగ మరింత పనిచేసే విధంగ డాక్టరేట్ ఇవ్వడం అనేది చాలా హర్షించదగ్గ విషయమని అన్నారు. గతంలో కూడ పెద్దన్న ఎన్నో అవార్డులు పొందాలని వికలాంగుడైన సమాజ సేవలో ప్రజల కోసం పనిచేసే వ్యక్తిగ నిలబడడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు భవిష్యత్తులో మరిన్ని అవార్డులు రివార్డులు డాక్టరెట్లు పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు. ఈసన్మాన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు విహెచ్పిస్ మండల అధ్యక్షులు చోళసముద్రము శ్రీరాములు ఎంఎస్పి ఎంఆర్పిఎస్ నాయకులు సూర్యనారాయణ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాల ఈశ్వరయ్య ఉపాధ్యక్షులు ముద్దలాపురం జన్నె ఆంజనేయులు జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు ఆదినారాయణ ఉపాధ్యక్షులు వెంకట్రాముడు ప్రజా సంఘాల నాయకులు ఆరుకు రమణ కమ్మూరు వన్నూరప్ప పాత్రికేయులు ఉరవకొండ నియోజకవర్గం ఆంధ్రప్రభ పిసి ఇంచార్జ్ ఎర్రిస్వామి సిద్ధప్ప జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు

## ఏప్రిల్ 14న జై భీమ్ ర్యాలీని విజయవంతం చేయండి



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ఏప్రిల్ 14న జై భీమ్ ర్యాలీని పెనుకొండలో నిర్వహించను న్నామని బహుజన చైతన్య వేదిక నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం సాయి ఆరామం గెస్ట్ హౌస్ లో గోడ పత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ మాట్లాడుతూ, ఆరోజు పెనుకొండలో వై జంక్షన్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీతో పాల్గొనా లని బహుజనులకు పిలుపునిచ్చారు. అంబేద్కర్ పూలే భావజాలాన్ని ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి వారు కన్న కలలు నిజం చేయడానికి బహుజనులందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కురుబ సంఘం అధ్యక్షులు సామకోటి ఆది నారాయణ మాట్లాడుతూ మనమెంతో, మనకంత అనే నినాదంతో బహుజనులు అందరూ ఏకమై రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, మన హక్కులు సాధించుకోవాలన్నారు. అధిక జనాభా కలిగి ఉన్న బహుజనుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కురుబ సంఘం ప్రధాన కార్యదర్శి రవికుమార్, నాయకులు రోద్దం బాబు, డివిఎంసి మెంబర్ రామాంజనప్ప, రంగేపల్లి నాగరాజు, బహుజన నాయకులు నరసింహప్ప, సాయి, వెంకటేష్, పైపల్లి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గా మైదానం వద్ద ముస్లింలకు తాగునీరు పంపిణీ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ముస్లింల పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా శనివారం నగరంలోని హెచ్ ఎల్ సి కెనాల్ దగ్గర ఉన్న ఈద్గా కు వచ్చే ముస్లిం సోదరులకు సిపిఎం ఇందిరా నగర్ శాఖ ఆధ్వర్యంలో మంచినీరు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నగర కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న ప్రజలందరూ మతసామరస్యం తో మెలగాలని అప్పుడే దేశా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. మనల్ని పాలిస్తున్న పాలకులు ప్రజలను విభజించి దేశ సంపదను కొద్దిమందికి కట్టబెట్టడం కోసం, తమ పరిపాలన వైఫల్యాలను ప్రజలు గమనించకుండా ఉండడం కోసం మతాల మధ్య ,కులాల మధ్య తగవులు పెడుతున్నారని, ప్రజలందరూ పాలకులు చేస్తున్న విధానాలను గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రకాష్, వెంకటనారాయణ, జీవ ఇందిరా గాంధీ నగర్ శాఖ కార్యదర్శి బోయ ఆంజనేయులు కాలనీ కమిటీ సభ్యులు రాము,మోహన్, రాఘవ, నాగేశ్వరరావు,రమణ వన్నూరప్ప పాల్గొన్నారు.



# కృష్ణాచారి కుటుంబానికి ఘన నివాళులు..



మడకశిర,మేజర్ న్యూస్: పట్టణంలో శనివారం జరిగిన తీవ్ర విషాదం ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఆత్మహత్య చేసుకుని మరణించడం బాధాకరమని రాష్ట్ర విశ్వ బ్రహ్మణ పరిరక్షణ సమితి అధ్యక్షులు పూలకుంట అరుణ చారి తెలిపారు. స్థానిక పట్టణంలోని గాంధీ బజార్ లో నివసిస్తున్న కృష్ణ చారి నివాసం వద్ద సోమవారం మృతుడు కృష్ణ చారి సోదరులను కలిసి ఈ విషాదానికి గల కారణాలను వారు అడిగి తెలుసుకున్నారు. తొలుతగా మృతులు కృష్ణాచారి, సరళ, సంతోష్ భువనేష్ చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా వారు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విశ్వబ్రాహ్మణ పరిరక్షణ సమితి అధ్యక్షులు పూలకుంట అరుణాచారి మాట్లాడుతూ, రాష్ట్రంలో బలుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రభుత్వం కార్పొరేషన్లను ఏర్పాటు చేసి, వారికి తోడ్పాటును అందిస్తోందన్నారు. అదేవిధంగా విశ్వబ్రాహ్మణ లకు కూడా కార్పొరేషన్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వానికి వారు సూచించారు. బ్రాహ్మణ కులంలో కూడా చాలామంది పేదవారు ఉన్నారని వారిని గుర్తించి వారి అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని వారు ప్రభుత్వానికి విన్నవించారు. అనంతరం కృష్ణ చారి కుటుంబ సభ్యులకు అన్ని విధాల అండగా ఉంటామని విశ్వబ్రాహ్మణ పరిరక్షణ సమితి సంఘం నాయకులు వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ పరిరక్షణ సమితి అధ్యక్షులు పూలకుంట అరుణాచారి, రాష్ట్ర అధికార ప్రతినిధి దంకణా చారి,అగళి జడ్పీటీసీ ఉమేష్, సెక్రటరీ నాగభూషణ చారి, తాలూకా బీసీ సెల్ సెక్రటరీ శివన్న, మాజీ జడ్పీటీసీ రమేష్ జనరల్ సీక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 14న జై భీమ్ ర్యాలీని విజయవంతం చేయండి

### - ర్యాలీకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చిన హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ



**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:** ఏప్రిల్ 14న భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ ఆధ్వర్యంలో పెనుకొండ వై.జంక్షన్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించబోయే జై భీమ్ ర్యాలీ మహాసభకు సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఎస్సీ,ఎస్టీ ,బీసీ,మైనార్టీ, బహుజనులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని బహుజన చైతన్య వేదిక నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం పుట్టపర్తి పట్టణంలోని సాయి ఆరామం నందు బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో జై భీమ్ ర్యాలీ గోడపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ పూలే,అంబేద్కర్ భావజాలాన్ని, ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి,వారు కన్న కలలను నిజం చేయడానికి బహుజనులు ముందుకు రావాలన్నారు. అనంతరం జిల్లా కురుబ సంఘం అధ్యక్షులు సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ "మనమెంతో - మనకంత" అనే నినాదంతో ముందుకు వెళ్తున్న బహుజన చైతన్య వేదిక కు బహుజనుల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆకాంక్షించారు. ఏప్రిల్ 14న నిర్వహించే అంబేద్కర్ జయంతిని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి జిల్లా కురుబ సంఘం ప్రధాన కార్యదర్శి రవికుమార్, గౌరవ అధ్యక్షుడు రొద్దం బాబు,గౌరవ సలహాదారులు డివిఎంసి మెంబర్, బీచగానిపల్లి రామాంజినప్ప, ఉపాధ్యక్షుడు రంగేపల్లి నాగరాజు, నాయకులు నరసింహప్ప, సాయి, వెంకటేష్, ఓబుల్ కుమార్, పైపల్లి నరసింహులు, రాంపురం రామంజి, పైడేటి రాందాస్, ఆంద్రస్, బోయ పసుల బాబు,నరేష్, సురేష్, పాల్గొన్నారు.

# ఆలూరు సాంబశివారెడ్డిని కలిసిన వైసీపీ నాయకులు

శింగనమల,మేజర్ న్యూస్ :ఎన్ఆర్ఐ విభాగ కో ఆర్డినేటర్ గా నియమితులైన ఆలూరు సాంబ శివారెడ్డిని శింగనమల మండల వైసీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. శివపురం తిరుపతయ్య,రమణారెడ్డి,నాగులగుండ్డం దాసరి వెంకటరమణ,మాజీ డీలర్ ఆది, నాయనవారిపల్లి నారాయణస్వామి తదితరులు ఆలూరు సాంబశివారెడ్డిని కలిసి ఆయనకు శాలువా కప్పి ఫ్లవర్ బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆలూరు సాంబశివారెడ్డిని ఎన్ఆర్ఐ విభాగ కో ఆర్డినేటర్ గా నియమించడం సంతోషకరమని తెలియజేశారు.ఆయన మరెన్నో ఉన్నతమైన పదవులు అలంకరించాలని తాము కోరుకుంటున్నామని తెలియజేశారు.



# శ్రీ సత్యసాయి జిల్లా ఫ్యాప్టో నూతన కార్యవర్గం ఎన్నిక

### - ఛైర్మన్‌గా గజ్జల హరి ప్రసాద్ రెడ్డి, సెక్రటరీ జనరల్‌గా కట్టుబడి గౌస్ లాజమ్

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఉపా ధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) శ్రీ సత్యసాయి జిల్లా ఛైర్మన్ గా హరి ప్రసాద్ రెడ్డి (ఎస్ టి యు), సెక్రటరీ జనరల్ గా గౌస్ లాజమ్ (డి టి యప్) , కోశాధికారిగా భాస్కర్ రెడ్డి (హెచ్ ఎంఏ) ఎన్నిక కావడం జరిగింది. ఈరోజు జూమ్ మీటింగ్ నందు ఫ్యాప్టో ఛైర్మన్ కోడూరు శ్రీనివాసులు అధ్యక్షతన ఫ్యాప్టో సమావేశం నిర్వ హించడం జరిగింది. ఈ సమావేశానికి పరిశీలకులుగా ఎస్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ సమావేశంలో వీరిని ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది. అలాగే కో-ఛైర్మన్లుగా రామకృష్ణ (ఎస్ ఏ ఏ) షామీవుల్లా(రూటా), డిప్యూటీ సెక్రటరీ జనరల్ గా సుధాకర్ (యుటిఎఫ్) చంద్ర (ఏ పి టి ఎఫ్ 257) హరిప్రసాద్ రెడ్డి ఏ పి టి ఎఫ్ 1938) , సెక్రటరీలుగా వెంకట నాయుడు (ఏ పి పి టి ఏ) ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలు భవిష్యత్ ఉద్యమ కార్యాచరణల పై నూతన కార్యవర్గం చర్చించింది. 20 వేల కోట్ల రూపాయల దీర్ఘకాలిక పెండింగ్ బకాయిలు చెల్లించాలని, పిఆర్సీ కమీషన్ ఏర్పాటు చేసి 30 శాతం మధ్యంతరభృతి ప్రకటించాలని, పెండింగ్ డీఏలు ప్రకటించాలని, 117ను రద్దు - పర్యవసానం, ప్రాథమిక పాఠశాలలను బలోపేతం, శాశ్వత ఉపాధ్యాయ బదిలీల చట్టం, సిపిస్ రద్దు, 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని తీర్మానాలు చేయడం జరిగింది.

రాష్ట్ర ఫ్యాప్టో పిలుపుమేరకు ఏప్రిల్ రెండో తేదీన దీర్ఘకాలిక పెండింగ్ బకాయిల, పిఆర్సీ, మధ్యంతర భృతి, పెండింగ్ డిఏలను ప్రకటించాలని నిర్వహించ తలపెట్టిన కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా, నిరసన కార్యక్రమాని అధిక సంఖ్యలో ఉపాధ్యాయిని, ఉపా ధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.



## కనువిందు చేసిన 'ఖాకీ' సైన్యం వస్త్ర ధారణ

**శ్రీ సత్యసాయి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ :** క్షణ క్షణం గుండెల్లో దేశభక్తి.. చెక్కుచెదరని క్రమశిక్షణ.. ఉద్రిక్తతలోనూ గుండె ధైర్యం ప్రతిరోజు విధి నిర్వహణలో సింహాల్ని తలపించే 'ఖాకీ' సైన్యం... సంప్రదాయ వస్త్రధారణలో 'సాధువులు'గా దర్శనమిచ్చారు. విశ్వావసు నామ ఉగాది పర్వదినం సందర్భంగా పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయం, డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో పుట్టపర్తి డీఎస్పీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది 'తెలుపు తెలుపు' దుస్తుల్లో కనువిందు చేయడం విశేషం. డీఎస్పీ విజయ్ కుమార్ తోపాటు పుట్టపర్తి సీఐ సునీత, నల్లమాడ సీఐ నరేంద్ర రెడ్డి, భద్రతా విభాగం సీఐ ప్రవీణ్, ఓడీసీ ఎస్ఐ మల్లికార్జున రెడ్డి, బుక్కపట్నం ఎస్ఐ కృష్ణమూర్తి తదితరులు నుదుటన బొట్టు, తెలుపు పంచె, చొక్కా, మెడలో సంప్రదాయ కండువా ధరించి డి.ఎస్.పి కార్యాలయంలో నిర్వహించిన పూజల్లో పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో జరుగుతున్న ఉగాది వేడుకల్లో పాల్గొని కలెక్టర్ టీఎస్ చేతన్ కు పుష్పగుచ్ఛం అందజేసి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. స్నేహపూరిత వాతావరణంలో ఉగాది ముచ్చట్లతో అందరూ కలిసి ఉగాది పచ్చడి ఆరగించారు. ఈ దృశ్యం సభికులను ఎంతగానో ఆకట్టుకుంది. నిత్యం ఎంతో పని ఒత్తిడిలో ఉన్న తమకు పండుగ సందర్భాలు ఎంతో ఇష్టమని డీఎస్పీ విజయ్ కుమార్ అన్నారు. ప్రతి తెలుగు పండుగకు ఇలాగే సంప్రదాయ వేషధారణను కొనసాగిస్తామని, గతంలో తాను కడప జిల్లాలో పనిచేసినప్పుడు కూడా ఉగాది పండుగకు తనతోపాటు సిబ్బంది కూడా సంప్రదాయ వస్త్రధారణతో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



శింగనమల,మేజర్ న్యూస్ : ముస్లిం సోదర,సోదరీమణులకు పరమ పవిత్రమైన రంజాన్ మాసపు ఉపవాసదీక్షల అనంతరం జరుపుకునే ఈదుల్ ఫితర్ రంజాన్ పండుగను శింగనమల మండల వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. శిఃగనమల, పెరవలితరిమెల,ఈస్ట్ నరసాపుర,ఆకులేడు తదితర గ్రామాలలో ఈద్గా మైదానం,మస్జిద్ ఏ ఫాతిమా, మస్జిదే బందానవాజ్ వద్ద పెద్ద ఎత్తున ఈద్ నమాజును సామూహికంగా ముస్లిం సోదరులు నిర్వచించారు. మత పెద్దలు హజరత్ సయ్యద్ అహ్మద్ పీర్ ఖాద్రీ సాహెబ్ పండుగ విశిష్టతను తెలియజేస్తూ,పండుగ పూట నమాజ్‌కు ముందు పేదలకు ఇచ్చే దానాన్నే ఫితర్ అంటారు. అందుకే ఈ పండుగకు ఈద్-ఉల్-ఫితర్ అనే పేరొచ్చిందని తెలిపారు. సమస్త మానవాళికి శాంతి చేకూరాలని హజరత్ సయ్యద్ అహ్మద్ పీర్ ఖాద్రి సాహెబ్ అల్లాహ్ ని వేడుకున్నారు.అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలుపుకోవడం జరిగింది.

## ప్రతినెల సివిల్ రైట్స్ డే నిర్వహించాలి

కదిరి టౌన్, మేజర్ న్యూస్: ప్రతినెల చివరి తేదీన ఎస్సీ ఎస్టీ కాలనీలలో సివిల్స్ రైట్స్ నిర్వహించేలా జిల్లా కలెక్టర్ చొరవ చూపాలని కదిరి డివిజన్ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాంప్రసాద్ నాయక్ కోరారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అదిరి నియోజకవర్గంలో ఇటీవల ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పైన కాంపెన్సేషన్ ఇవ్వలేదని పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీలు లపై దాడులు జరిగాయని అయిన న్యాయం చేకూరలేదని పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ ఆసుల భూ ఆక్రమణలు జరిగాయని వాటిపై అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని తెలిపారు. జిల్లా కలెక్టర్ చొరవచూపి కదిరి నియోజ కవర్గంలో పాటు అన్ని నియోజకవర్గాల్లో ప్రతి నెల 30వ తేదీన అమలు చేసే విధంగా చూడాలని విన్నవించు కుంటున్నట్లు పేర్కొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీకగా మసూద్ స్వామి దర్గా : ఎంపీడీఓ

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలో వెలసిన శ్రీ మసూద్ స్వామి దర్గా కుల,మతాలకు అతీతంగా మత సామరస్యానికి ప్రతీకగా నిలవడం సంతోషకరమని ఎంపీడీఓ భాస్కర్ తెలియజేశారు. హిందూ,ముస్లింలు ఐక్యంగా మసూద్ స్వామి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించు కోవడం సంతోషకరమని తెలియజేశారు. రంజాన్ పండుగ సందర్భంగా తాము మసూద్ స్వామిని దర్శించుకున్నట్లు తెలియజేశారు.శింగనమల గ్రామంలో కుల,మతాలకు అతీతంగా గ్రామంలో ఎవరింట్లోనైనా ఏ శుభ కార్యక్రమం జరిగిన ముందుగా మసూద్ స్వామి దర్గాలో చక్కెర చదివింపులు చేయించుకోవడం ఆనవాయితీగా వస్తోందని ఆయన తెలియజేశారు.మసూద్ స్వామి దర్గా శింగనమలలో వెలసడం ఎంతో గొప్ప విషయం అని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఫకృద్దీన్, కాయల రమణయ్య, శేఖరా, మునేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## హిందూపురంలో హోటళ్లు ,షాపులు రాత్రి 10 గంటల లోపే మూసివేయాలి..

### - డిఎస్పి కెవి మహేష్..

హిందూపురం మేజర్ న్యూస్ : - రంజాన్ మాసంలో హిందూపురం పట్టణంలో పొడిగించిన సమయ వేళల్లో మంగళవారం యధావిధిగా 10 గంటల లోపే హోటల్స్, షాపులు మూసివేయాలని హిందూపురం డి.ఎస్.పి కెవి మహేష్ సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష లలో ఉన్న ముస్లిం సోదరులు దృష్టిలో ఉంచుకొని రాత్రి వేళల్లో కొద్దిగా మార్పులు చేస్తూ 10 గంటల నుండి 10.30 గంటల వరకు వీటిని పొడిగించడం



జరిగింది. అయితే రంజాన్ మాసం సోమవారం ముగియడం తో పోలీసు నిబంధన పొడిగిస్తూ మంగళవారం నుండి రాత్రి 10 గంటల లోపే పట్టణంలోని హోటళ్లు, షాపులు మూసివే యాలని ఆయన తెలియ జేశారు. పోలీస్ నిబంధనలు ప్రతి ఒక్కరు తప్పక పాటించాలని సూచిం చారు.

## గుండెపోటుతో సచివాలయ ఉద్యోగి మృతి

### - సంతాపం వ్యక్తం చేసిన మండల అధికారులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం రూరల్ మండలం కామారుపల్లి గ్రామ సచివాలయంలో సంక్షేమ, విద్యా సహాయకుడిగా విధులు నిర్వహిస్తున్న మాసినేని శ్రీపతి సోమవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో గుండెపోటుకు గురై మృతి చెందాడు. శ్రీపతి మృతి చెందిన విషయం తెలుసుకున్న రూరల్ మండలం ఎంపీడీఓ దివాకర్, ఈ ఓ ఆర్ డి వెంకట నాయుడు, మండలంలోని అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, గ్రామపంచాయతీ



కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు సాటి ఉద్యోగి శ్రీపతి మృతి సమాచారం తెలియని తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. శ్రీపతి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. శ్రీపతి సొంత ఊరు రాప్తాడు మండలం పుల్లలరేవు గ్రామం, అతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. శ్రీపతి మృతితో వారి కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## మూడు రోజులపాటు జిల్లేడు గుంట, భక్తరపల్లి స్వామి వార్ల దర్శనాలు నిలిపివేత..

### - కార్యనిర్వహణ అధికారి బి నరసింహారాజు

మడకశిర మేజర్ న్యూస్: మండల పరిధిలోని ప్రసిద్ధి చెందిన జిల్లెడగుంట ఆంజనేయస్వామి అదేవిధంగా భక్తరపల్లి లక్ష్మీనరసింహస్వామి దర్శనాలు మూడు రోజులపాటు నిలిపివేశామని ఆలయ కార్యనిర్వహణ అధికారి బి నరసింహారాజు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీ లక్ష్మి నరసింహ స్వామి, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాలలో పనిచేయుచున్నటువంటి అర్చకులలో నాలుగు కుటుంబాలలో ఒకరైనా నారాయణప్ప అనే అర్చకుడు సోమవారం ఉదయం మరణించారని తద్వారా తిరిగి బుధవారం ఆలయాల పరిశుభ్రత గావించి, గురువారం ఉదయం నుండి స్వామి వార్ల దర్శనాన్ని తిరిగి ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. కావున ఈ విషయాన్ని భక్తులు గమనించి సహకరించాలని ఆలయ కార్య నిర్వహణ అధికారి మీ నరసింహారాజు భక్తులను కోరారు.